# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 29, మార్చి 2025 16 పేజీలు






## ప్రణాళికాబద్ధంగా నల్గొండ పట్టణ అభివృద్ధి

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మాస్టర్ ప్లాన్ ప్రకారం పట్టణ అభివృద్ధికి చర్యలు 2వ పేజీలో..




# పునర్విభజనపై.. పునరాలోచించాలి

## కేంద్రానికి కాంగ్రెస్ విజ్ఞప్తి

- సీఎం తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన అసెంబ్లీ
- పునర్విభజనపై దక్షిణాది రాష్ట్రాల గరం
- పాత విధానాన్ని కొనసాగించాలి
- కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కార్యాచరణ
- పునర్విభజనను వ్యతిరేకిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు

జనాభా ప్రకారం పార్లమెంట్ స్థానాల పునర్విభజన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జనాభా ఆధారంగా పార్లమెంట్ స్థానాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలకు తీరని నష్టం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వము, పార్టీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే కేంద్రంలో ఉత్తరాది రాష్ట్రాల అధిపత్యము కొనసాగుతున్న నేపద్యంలో డి లిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలు మరింత నష్టపోయే అవకాశం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా శాసనసభ సమావేశాల్లో స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇద్దరు కాంగ్రెస్ ఎంపీలు జనాభా ఆధారంగా డీ లిమిటేషన్ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వద్దు అంటే వద్దు అంటున్నారు.

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. లిఖిత రాజ్యాంగం. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానాన్ని అనుసరిస్తున్నాం. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తూ ప్రజల తీర్పు ప్రకారం పార్టీలు ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నాయి. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాలనలో ప్రజల భాగస్వామ్యం ఉంటుంది. ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా పాలకులు విధాన నిర్ణయాలు చేయాలి. ఏకపక్ష విధానాలు అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలు చేపట్టిన ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికల్లో ప్రజలు ప్రతిష్టాత్మకమైన తీర్పుని ఇస్తారు. ప్రజల తీర్పును రాజకీయ పార్టీలన్నీ గౌరవించక తప్పదు.

2 లో..

# బియ్యమేనా.. పప్పు..ఉప్పు ఏదీ?

## అమ్మహస్తం పథకాన్ని పునఃరుద్ధరించాల్సిందే

- -బియ్యం పంపిణీకే పరిమితం అవుతున్న రేషన్‌షాపులు
- -అంత్యోదయ కార్డులకు అడ్రస్సు లేని పంచదార
- -ఆగం ఆగం అవుతున్న పల్లెప్రజానీకం
- -సీఎం ప్రకటనపైనే గంపెడాశలు పెట్టుకున్న సామాన్యప్రజలు

**భువనగిరి, ప్రభాతవార్త :**
పేదోడి కంచెంలో అన్నం గిన్నెగా మారిన ప్రజాపంపిణీ వ్యవస్థను ప్రక్షాళన చేసి నిత్యావసర సరుకులను అందించాలనే డిమాండ్ పేద, మధ్య తరగతి వర్గాల నుంచి వినవస్తుంది. సబ్సిడీ ధరలపై ప్రజలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే



2 లో..



2 లో..

# మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**పెద్ద అడిశర్లపల్లి, 28 మార్చి, ప్రభాతవార్త:**
గుడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ఉద్దేశించి పౌష్టికాహారం, వైద్య చికిత్సలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు కు జిల్లా ఇలా త్రిపాఠి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు గర్భిణీ స్త్రీల చేతుల్లోనే ఉందని, వారు తీసుకోబోయే ఆహారం, జాగ్రత్తల పైనే పుట్టబోయే పిల్లలు ఆధారపడి ఉంటారని అన్నారు. అందువలన ప్రతి మహిళ తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలను చేయించుకోవడం,

# పునర్విభజనపై పునరాలోచించాలి

(మొదటి పేజీ తరువాయి..)

పార్లమెంట్ సీట్ల సంఖ్య పెంచకుండానే పునర్విభజన చేయాలని అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర శాసనసభ విజ్ఞప్తి చేసింది. జనాభా ఆధారంగా విభజిస్తే దక్షిణాది ప్రాతినిధ్యం 19 శాతానికి తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. ఇకముందు దక్షిణాది రాష్ట్రాల ప్రమేయం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు మెండుగా ఉంటాయని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు అంటున్నారు. రాజకీయంగా ఉద్యమాలపరంగా ఎంతో చైతన్యవంతమైన ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా ముక్తకంఠంతో జనాభా ఆధారంగా డీ లిమిటేషన్ వద్దని గంటాపదంగా చెప్తున్నారు. గతంలో ప్రధానమంత్రిగా పనిచేసిన ఇందిరాగాంధీ, అటల్ బీహార్ వాజ్పేయి జనాభా లెక్కను పరిగణలోకి తీసుకోకుండా ఉన్న 543 పార్లమెంట్ సీట్లనే కొనసాగిస్తూ పునర్విభజన చేశారని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం కూడా ఇదే విధానాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న ఏకపక్ష నిర్ణయాలతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతోందని ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎంపీలు అంటున్నారు. వివిధ రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకొని సంప్రదింపులు జరిపిన తర్వాతే పునర్ విభజన ప్రక్రియ చేపట్టాలని అంటున్నారు. జనాభాను మాత్రమే ప్రామాణికంగా తీసుకోకూడదని పార్లమెంటు సీట్ల సంఖ్యను యథాతథంగా కొనసాగించాలని రాష్ట్రాన్ని యూనిట్గా తీసుకొని నియోజకవర్గాల సరిహద్దుల మార్పులు చేర్పులు చేపట్టాలని అంటున్నారు. జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ ఎస్టీ సీట్ల ను పెంచి మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో నిర్దేశించిన ప్రకారం 119 శాసనసభ స్థానాలను 153కు పెంచాలని రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులంతా కోరుతున్నారు. అవసరమైతే రాజ్యాంగ సవరణ చేపట్టాలని అంటున్నారు. రాష్ట్రాల మధ్య మంచి సంబంధాలు కొనసాగాలంటే పాత వాటినే కొనసాగించాలంటున్నారు. గతంలో ప్రధాన మంత్రులైన ఇందిరాగాంధీ, అటల్ బీహార్ వాజ్పేయి అనుసరించిన విధానాలను కొనసాగించకుండా ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంటున్నారు. ప్రస్తుతము 543 లోక్సభ స్థానాలు ఉన్నాయి. వీటిల్లో దక్షిణాది రాష్ట్రాల వాటా 24 శాతం. కేంద్ర ప్రభుత్వము జనాభా ఆధారంగా డీ లిమిటేషన్ చేస్తే 19 శాతానికి తగ్గుతుందని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ వివిధ రాజకీయ పక్షాలతో సమావేశాలను నిర్వహించి ఉమ్మడి నిర్ణయం తీసుకొని డీలిమిటేషన్ను వ్యతిరేకిస్తూ కేంద్రానికి విన్నవించేందుకు అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు కాంగ్రెస్ కార్యాచరణ రూపొందిస్తుంది. ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే అన్ని ప్రయత్నాలను ఐక్యంగా నిరోధించేందుకు కాంగ్రెస్ చర్యలు చేపట్టింది. త్వరలో హైదరాబాదులో జేఏసీ రెండవ సమావేశాన్ని నిర్వహించి దేశ భవిష్యత్తును అన్యాయంగా తీర్చిదిద్దే ప్రయత్నాలను నిరోధించేందుకు దక్షిణాది రాష్ట్రాలు ముందుకొస్తున్నాయి. ఈ క్రమంలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జనాభా ఆధారంగా డీ లిమిటేషన్ చేయాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం కేంద్రం అమలు చేస్తే తెలంగాణ రాష్ట్రంలో 119 అసెంబ్లీ స్థానాల నుండి 153 కు పెరగాల్సి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 175 నుండి 225 స్థానాలకు పెరగాల్సి ఉంటుంది. కానీ అమలు చేయడం లేదు. 11 సంవత్సరాలుగా అమలు చేయడం లేదని అంటున్నారు. జమ్మూ కాశ్మీర్, సిక్కిం రాష్ట్రాలలో 2011 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకొని శాసనసభ నియోజకవర్గాల సంఖ్యను పెంచినప్పుడు కేంద్ర ప్రభుత్వ ద్వంద వైఖరి అర్థమవుతుందని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వము వివక్ష చూపుతుందని ఆరోపిస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కేరళ తమిళనాడు కర్ణాటక పుదుచ్చేరి తదితర రాష్ట్రాలకు నష్టం జరగనుంది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు హైదరాబాదులో దక్షిణాది రాష్ట్రాల నేతలతో సమావేశం ఏర్పాటు చేయించి పునర్విభజనకు వ్యతిరేకంగా ఉద్యమించేందుకు కార్యాచరణ రూపొందించనున్నారు. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేస్తే ఉత్తరాది రాష్ట్రాలైన బీహార్ ఉత్తర ప్రదేశ్ మధ్యప్రదేశ్ రాజస్థాన్ ఛత్తీస్గఢ్ తదితర రాష్ట్రాలలో నియోజకవర్గాలు పెరుగుతాయి.

దక్షిణాది రాష్ట్రాలలో పెరగవు. దీంతో లబ్ధి పొందవచ్చని కేంద్ర ప్రభుత్వము ప్రయత్నాలు చేస్తుందని కాంగ్రెస్ శ్రేణులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ పునర్విభజన మంటలు వివిధ పార్టీల్లో నెలకొన్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో సెగ పుట్టడంతో ఆందోళనకు సిద్ధమవుతున్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు.

# ప్రణాళిక బద్ధంగా నల్గొండ పట్టణ అభివృద్ధి

నల్గొండ, ప్రతినిధి. ప్రభాతవార్త మార్చి 28

ప్రణాళిక బద్ధంగా నల్గొండ పట్టణ అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్యాలయంలో నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో రానున్న మూడు నెలల్లో తాగునీరు ,విద్యుత్తు, తదితర సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాను తీసుకోవా ల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం టౌన్ పట్టణంలో ఎలాంటి తాగునీటి సమస్య లేదని, రానున్న పది పదిహేను రోజుల్లో వరి కోతలుపూర్తి తాయని, అప్పుడు నల్గొండ పట్టణానికి సమీపం లో ఉన్న పానగల్ ఉదయ సముద్రం రిజర్వా యర్ను పూర్తిగా నింపుతామని, దానివల్ల పట్టణ లో ఎలాంటి తాగునీటి సమస్య రాదని చెప్పా రు. పట్టణంలో విద్యుత్ సమస్య లేకుండా 5 ఎంవిఏ ట్రాన్స్ఫార్మర్ తో పాటు, కోటి రూపాయ లతో 8 ఎం వి ఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.600 కోట్ల రూపా యలతో రోడ్లు, డ్రైనేజీ వంటివి చేపట్టడం జరిగిందన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు వేరుగా సేకరించేందుకు రానున్న 15 రోజుల్లో ఇంటింటికి కొత్తగా రెండు బుట్టలను ఇచ్చేందుకు టెండర్లు పిలువనున్నామని, ప్రజలు వారి బాధ్య తగా భావించి మున్సిపల్ వాహనాలు వచ్చిన ప్పుడు తడి, పొడి చెత్తలను వేరువేరుగా చేసి ఇవ్వాలని అన్నారు. డంపింగ్ యార్డ్, ఎస్టిపిల ను నూతన సాంకేతిక టెక్నాలజీతో తీర్చిదిద్దేం దుకు కృషి చేస్తున్నామని చెప్పారు. జిల్లా యం త్రాంగం ప్రజాప్రతినిధులందరూ మూడు నెలలు మున్సి పల్ వార్డులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేయాలని ,ప్రత్యేకించి వార్డు అధికారులు సమస్యలను తెలుసుకుని జిల్లా యం త్రాంగం దృష్టికి ,తన దృష్టికి తీసుకు రావాలన్నారు. ప్రజలు పారిశుధ్యం విషయంలో సహకరించడం తోపాటు, పన్నులు సకాలంలో చెల్లించాలన్నారు. ఎస్ డి ఎఫ్ ద్వారా 125 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిం దని, వచ్చే సంవత్సరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. టిఎఫ్ఐడి సి కింద 12 కోట్లు ఐటీవలే మంజూరు చేయించడం జరిగిందని, జూన్ మొదటి వారంలోగా పట్టణంలోని అన్ని రహదారులపై డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ను పూర్తి చేస్తామని చెప్పారు. లతీఫ్ సాహెబ్ గుట్ట, బ్రహ్మంగారి గుట్టకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 120 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్డు నిర్మించనున్నామని, తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, ట్రాన్స్కో ఎస్ ఈ వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# బియ్యమేనా ..? పప్పు, ఉప్పు ఏది ..!

(మొదటి పేజీ తరువాయి..)

లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాల్లో కేవలం బియ్యం పంపిణీకే పరిమితం అవుతున్నాయి. గతంలో రూ.2ల కిలో బియ్యం పేరిట దివంగత సీఎం ఎన్టీఆర్ పేదోడి కంచెంలో అన్నం నిండాలనే పథకాన్ని ప్రారంభించగా ... తదనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సరుకులను జోడించి, పేద, మధ్య తరగతి వర్గాలకు తక్కువ ధరకే నిత్యావసర సరుకులను అందించింది. ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి కిరణ్కుమార్రెడ్డి 2013 ఏప్రిల్ నెలలో అమ్మ హస్తం పథకం కింద రూ.185కే 9 రకాల నిత్యావసర సరుకుల పంపిణీకు అంకురార్పణ చేసింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ అనతికాలంలో రాజకీయ సమీకరణలు మారడంతో అమ్మహస్తం పథకానికి మంగళం పాడడమే కాకుండా కేవలం రేషన్షాపుల్లో బియ్యం పంపిణీకే పరిమితం అయ్యారు. దీంతో పేదోడికి నిత్యావసర సరుకులు అందకుండా పోవడంతో పడరాని పాట్లు పడుతున్నారు. మార్కెట్లో ధరలు కొండెక్కడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు దినం పనిచేసి రెక్కలు ముక్కలు చేసుకుని తెచ్చిన డబ్బులు నిత్యావసర సరుకులకే వెచ్చించాల్సిన దుస్థితి నేడు గ్రామీణ ప్రాంతాలలో దాపురించింది. ఈ నేపథ్యంలో సంపన్నులు తినే సన్నబియ్యాన్ని సామాన్య ప్రజల కడుపు నింపాలని బృహత్తర లక్ష్యంతో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేపు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని హుజూర్ నియోజకవర్గ కేంద్రంగా సన్నబియ్యం పంపిణీకు పంపిణీ చేసే ప్రక్రియకు పచ్చ జెండా ఊపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అమ్మహస్తం పథకం కింద రూ.185లకే చింతపండు, ఉప్పు, పప్పు, పామాయిల్, కారంపొడి, గోధుమపిండి, తదితర సరుకులను పంపిణీ చేయడంతో బడుగులకు కరువు తీరింది. రేపు సన్నబియ్యం ప్రారంభానికి సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రే అడుగుల వేస్తుండడంతో 13 యేండ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన అమ్మహస్తం పథకాన్ని తిరిగి పునరుద్ధరించాల్సి దేనంటూ సామాన్య మధ్య, పేద వర్గాల నుంచి డిమాండ్ రేకెత్తుతుంది. సీఎం ప్రకటనపైనే పల్లె ప్రజానీకం గంపెడాశలు ఆశలు పెట్టుకున్నారు. ఇదిలా ఉండగా ... ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 9లక్షలు 89వేల 158 రేషన్కార్డులు ఉండగా 29,28,549 యూనిట్లకు గాను ఒక్కొక్కరికి 6 కిలోల బియ్యం చొప్పున ఉగాది నుంచి సన్నబియ్యం పొందనున్నారు. అందులో నల్గొండ జిల్లాలో 991 రేషన్షాపుల ద్వారా 4,66,522 కుటుంబాలలో గల 13,85,442, సూర్యాపేట జిల్లాలో 650 రేషన్షాపుల్లో 3,25,235 కుటుంబాల్లో గల 9,30,223 యూనిట్లకు, యాదాద్రి జిల్లాలో 515 రేషన్షాపుల ద్వారా 2,17,072 కుటుంబాల్లో గల 6,64,043 యూనిట్లు సన్నబియ్యం పొందనున్నారు.



# మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చు

(మొదటి పేజీ తరువాయి..)

తల్లి, బిడ్డల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు, దేవరకొండ ప్రాంతంలో మహిళల్లో రక్తహీనత, మాత, శిశు మరణాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మేనరిక వివాహాల వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ,అందుకే ఈ ప్రాంతంలో మహిళలు వివిధ రకాల జబ్బులతో బాధపడడం తాము గుర్తించినట్లు తెలిపారు .వీటన్నిటిని అరికట్టేందుకు మహిళల్లో పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా, సరైన సమయంలో వైద్య చికిత్సలు పొందడం, పుట్టబోయే బిడ్డ, పుట్టిన పిల్లల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. దేవరకొండ ప్రాంతంలో సంభవించే ప్రతి శిశు మరణం కేసును కూలంకషంగా సమీక్షి స్తున్నామని తెలిపారు. సరైన ఆహారం తీసుకోకుంటే పుట్టబోయే పిల్లలు అనారోగ్యంతో పుడతారని, అవయవాలు సరిగా లేకుండా పుడతారని, ముఖ్యంగా మేనరికం వల్ల ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అన్నారు . గర్భిణీ స్త్రీలు తీసుకునే భోజనం పైనే భావితరాలుఆధారపడి ఉంటాయన్నారు. స్థానికంగా లభించే తృణధాన్యాలు ,పప్పులు వంటి ఆహారాన్ని తీసుకోవాలని, ఆకుకూరలు ,కూరగాయలతో పాటు, మాంసకృతులు తీసుకోవాలని చెప్పారు. పిల్లలు పుట్టిన తర్వాత రెండు సంవత్సరాల వరకు జాగ్రత్తగా చూసుకోవాలని, ఆయా సమయాలలో టీకాలు వేయించడం, రోగ నిరోధక శక్తిని పెంచేందుకు అవసరమైన మందులు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారంతో పాటు ,ఓఆర్ఎస్ పాకెట్లు, కొబ్బెర నీళ్లు , పళ్ళ రసాల వంటివి గర్భిణీ స్త్రీలు తీసుకోవాలని అప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం అంతగా పుడతారని చెప్పారు. భవిష్యత్తులో మహిళలు మంచి స్థానంలో ఉండాలంటే ఇప్పటినుండే పౌష్టికాహారంతో పాటు, బాగా చదువుకోవడం, ముందస్తు ప్రణాళిక చేయాలన్నారు. మగ, ఆడ వివక్షతను విడనాడాలని, ఎట్టి పరిస్థితులలో లింగనిర్ధారణ పరీక్షలు చేయరాదని, ఒకవేళ ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు, చేయించుకున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుత సమాజంలో కుమారుల కంటే కూతుర్లే తల్లిదండ్రులను బాగా చూసుకుంటున్నారని, అందువల్ల వివక్షను చూపించవద్దని పునరుద్ఘాటించారు. అనంతరం దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక మాట్లాడుతూ మహిళలు ఆర్థికసాధికారత సాధించేందుకు ప్రయత్నించాలని ,అప్పుడే కుటుంబంలో విలువ పెరుగుతుందని,ఇందుకు ఖాళీగా ఉండకుండా చిన్న పనైనా చేసుకోవాలని, మహిళలపై గృహహింస ఇతర దౌర్జన్యాలకు పాల్పడినట్లయితే తమను ఆశ్రయించాలని, ప్రభుత్వం మహిళలకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండేందుకు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, మగపిల్లాడైన, ఆడపిల్ల అయినా ఒకటే అని, అందువల్ల ఆడ, మగ తేడా లేకుండా చూడాలని కోరారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. అంతేకాక ప్రసవమైన వెంటనే తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని ప్రసవానికి ముందు ప్రశాంత వాతావరణంలో ఉండాలని ఎట్టి పరిస్థితులలో మేనరికం వివాహాలు చేసుకోవద్దని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణీ మాట్లాడుతూ మహిళలు రక్తహీనత నుండి బయటపడేందుకు ఐరన్ మాత్రలు తీసుకోవాలని, సకాలంలో టీకాలు వేసుకోవాలని, గర్భిణీ స్త్రీలు పిల్లలకు ముర్రుపాలు పట్టాలని దీనివల్ల బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ విజయ మాట్లాడుతూ సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల రక్తహీనత వస్తుందని ,ఆరోగ్యమైన బిడ్డ పుట్టడం తల్లి తీసుకునే ఆహారం పైన ఆధారపడి ఉంటుందని, కిషోర బాలికలు, మహిళలు జంక్ ఫుడ్ తీసుకోవద్దని ,ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా ఎక్సర్సైజ్ చేసినట్లయితే కిషోర బాలికలు వయసుకు ముందే రజస్వల కాకుండా ఆపవచ్చని,అలాగే బహిష్టులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే డాక్టర్ను సంప్రదించాలని అన్నారు. మహిళలు బాల్య వివాహాలు చేసుకోవద్దని, దీనివల్ల అనేక సమస్యలు వస్తాయని ,అవయవాలు సరిగా లేకపోవడం వంటి వాటితో బిడ్డలు పుడతారని, ఎంసీపీ కార్డులను తప్పనిసరిగా వాడాలని అన్నారు. కార్యక్రమంలో గుడిపల్లి తహసిల్దార్ మధు, ఎంపీడీవో పద్మ, హెసిని, పిహెచ్ సి సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి

## సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి

*చౌటుప్పల్, మార్చి 28 ప్రభాతవార్త*

రైతుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పాటుపడినట్లు చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ సింగిల్‌విండో సర్వసభ్య సమావేశం శుక్రవారం అధ్యక్షులు దామోదర్‌రెడ్డి అధ్యక్షతన సంఘం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా జమ ఖర్చులు, లాభ నష్టాలను, అంచనా బడ్జెట్‌ను సెక్రటరీ వై.రమేష్ సమావేశంలో వినిపించారు. ఈ సందర్భంగా సభ్యులు ఏకాభిప్రాయం మేరకు పలు అంశాలపై తీర్మాణం చేశారు. రూ.64 లక్షలతో 750 మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణం, రూ.16 లక్షలతో ప్రహరిగోడ నిర్మాణం, రూ.13 లక్షలతో ఎస్.లింగోటం గ్రామంలోని సంఘ భవనమకు మరమ్మత్తులు, వంద శాతం రైతులకు రుణాలు మాఫీ చేయాలని తీర్మాణించారు. చౌటుప్పల్‌లో హార్టికల్చర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుకలు సంఘం ద్వారా టార్పాలిన్లు అందజేయాలని, రైతు సమాఏవశ మందిర నిర్మాణం కోసం శంఖుస్థాపన చేశారు. ఈ సమావేశంలో ఎంఎట ముత్యాల నాగరాజు,




సంఘం సభ్యులు చెన్నగోని అంజయ్యగౌడ్, బోరెం నర్సి రెడ్డి, దుర్క కృష్ణ, పబ్బతి వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం, బొడ్డు పద్మ, దుబ్బాక శశిధర్‌రెడ్డి, డి.బాలరాజు, బాతరాజు సాయిలు, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, సంజీవరెడ్డి, బూర్గు కృష్ణారెడ్డి, ఎస్.రాంరెడ్డి, యాదయ్య, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నిరంజన్‌గౌడ్, జెజె.రెడ్డి, అయోద్య, కిష్టయ్య, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

# తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలి

*గుండాల, మార్చి 28 ప్రభాతవార్త:*

సహకార సంఘం నుంచి పంట రుణాలు పొందిన రైతులు నిర్దిష్ట గడువులోపు తిరిగి చెల్లించి ప్రభుత్వం కల్పించే వడ్డీ రాయితిని సద్వినియోగం చేసుకోవాలని సింగల్ విండో చైర్మన్ లింగాల భిక్షం అన్నారు .శుక్రవారం గుండాల పిఎసిఎస్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసింగి సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని ,అందులో భాగంగా పిఎసిఎస్ ఆధ్వర్యంలో గతంలో మాదిరిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు .రైతులు పండించిన ధాన్యాన్ని మధ్య దళారీలకు అమ్మి నష్టపోకుండా పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను



పొందాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పి.యాదలక్ష్మి మ్మ ,సీఈవో వై .నాగయ్య, డైరెక్టర్లు పొన్నగాని అంజయ్య ,ఎగమాటి విద్యాసాగర్ రెడ్డి, సంఘి బాల కొమరయ్య, చాడపెంటమ్మ, అంగిడి బక్కయ్య ,జంపాల కొమరయ్య , సింగారం ఉప్పలయ్య, సిబ్బంది ఎస్ హనుమంతు, బూడిద సోమన్న ,తాండ్ర ప్రదీప్ కుమార్ ,బి. మంగ ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఇఫ్తార్ విందు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముస్లింలకు అండగా వుంటుందని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఖమ్మం రోడ్ పెట్రోల్ బంక్ ఎదురుగా గల ..మఫ్ ఫిరా మసీదు వద్ద మాజీ కౌన్సిలర్ షేక్ జహీర్‌ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కొప్పుల వేణారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, ముస్లింలకు అన్ని రంగాలలో మాజీ మంత్రివర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డిప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠినమైన దీక్షతో ఉపవాసం వుంటున్న ముస్లిం సోదరులకు మాజీ కౌన్సిలర్ జహీర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ముస్లిం మతపెద్ద ఇమామ్ ముఫ్తి అస్రార్ కోరిన విధంగా సూర్యాపేట జిల్లా కేంద్రం నందు ముస్లిం బాలికల అరబిక్ పాఠశాలకు విశాలమైన ప్రాంగణంలో లో ఏర్పాటు చేయడానికి మాజీ మంత్రి, నియోజకవర్గం మాజీ మంత్రివర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో మాట్లాడి



స్థలం మంజూరు కోసం జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తో, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి తో, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లడతామని అన్నారు. విద్య, వైద్యం, ప్రభుత్వ పథకాల అమలులో ముస్లిం సోదరులు నేరుగా మాజీ మంత్రివర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి నేరుగా కలిసి తెలియజేయ వచ్చని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగ అందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో రంజాన్ పండుగ జరుపుకోవాలని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

*చండూరు రూరల్,28మార్చి,ప్రభాతవార్త:*

శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోని వచ్చిన తరువాత అమలు చేయలేదని బిజెపి నాయకులు ఆరోపించారు.చేయూత పథకం ద్వారా పెన్షన్ ప్రతి నెల రూ.4వేలు,మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి గృహిణికి ప్రతి నెల రూ.2500 అందజేస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేయలేదన్నారు.శుక్రవారం భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో అర్హులైన ప్రజలనుండి ధరఖాస్తులను తీసుకొన్నారు.మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద అర్హులకు ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు,అదేవిదంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంవద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు,మునుగోడు అసెంబ్లీ కో కన్వీనర్ కాసాల జనార్ధన్‌రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు బొబ్బల మురళిమనోహర్‌రెడ్డి,బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నాంపల్లి చంద్రశేఖర్,మండల నాయకులు పులిజాల రవీందర్,తుల్లా వెంకన్న,కడాని నర్సింహ,అబ్బనగోని యలాద్రి,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను పరిస్కరించాలి

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 28 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాణపురం మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపిస్తూ సిపిఎం నాయకులు ఆరోపించారు. సిపిఎం పోరుబాటలో భాగంగా ప్రజా సమస్యలను పరిస్కరించాలని కోరుతూ నారాయణపురం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుంటే ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు.

# సీసీ కెమెరాలతో నేరాలు అరికట్టవచ్చు

*అడ్డగూడూరు, మార్చి 28 ప్రభాతవార్త:*

గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చని ఎస్ఐ డి.నాగరాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చౌల్లరామారంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ మాజీ, బీఆర్ఎస్ కొమ్మిడి శకుంతల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.21వేలతో ఏర్పాటు చేసిన 3 సీసీ కెమెరాలను ఎస్ఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని ప్రజలకు అవగాహన కల్పించారు.మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి, తోట కృష్ణారెడ్డి, అవిరెండ్ల యాదయ్య, మాజీ వార్డు సభ్యులు తోట భాస్కర్ రెడ్డి, కురాకుల జయమ్మ, గ్రామస్తులు కొమ్మిడి జ్యోతి, తోట సోమలక్ష్మి మ్మ, కమ్మంపాటి నరేందర్ గౌడ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

*బీబీనగర్, మార్చి 28 ప్రభాతవార్త:ం*



రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తన గృహంలో శుక్రవారం ముస్లిం సోదరులకు రంజాన్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి అక్బర్, నాయకులు బెండ ప్రవీణ్, నారగోని మహేష్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన మార్కెట్ చైర్మన్

*తిరుమలగిరి మార్చి 28 ప్రభాతవార్త.*

తిరుమలగిరి పట్టణ కేంద్రంలో మసీదు నందు వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ రంజాన్ ఇఫ్తార్ విందులతో ముస్లింతో పాటు హిందువుల మధ్యన సోదర భావం పెంపొందించవచ్చని అన్నారు. పవిత్ర రంజాన్ పురస్కరించుకొని ముస్లిం సోదరులు 40 రోజులుగా ఉపవాస దీక్షలను చేపట్టడం వారి సంప్రదాయానికి నిదర్శనమని అన్నారు. రంజాన్ పర్వదినం మత సంస్కారానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు దీంతో సోదర భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.రంజాన్ మాసం ఆధ్యాత్మిక భక్తికి స్వీయ క్రమశిక్షణకు మారుపేరుగా భావిస్తారని సమాజంలో కృతజ్ఞత ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేద ప్రజలను ఆదుకోవడానికి వారికి దానం చేయడానికి కోపాన్ని నిగ్రహించుకోవడానికి ఈ రంజాన్ పండుగ జరుపుకుంటారని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలు పెంపొందించే విధంగా కృషి చేస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, మాజీ కౌన్సిలర్ బత్తుల శ్రీను, నాయకులు పత్తి పురం సుధాకర్, గాదరబోయిన లింగయ్య, రాకేష్, తరుణ్,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

*నడిగూడెం, మార్చి 28, ప్రభాతవార్త:*



మార్చి 30న హుజూర్నగర్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రారంభించనున్న రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్న సందర్భంగా నడిగూడెం మండలం నుంచి వివిధ హోదాలలో ఉన్న ప్రజా ప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , పార్టీ శ్రేణులు అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు యాతాకుల జ్యోతి మధుబాబు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వక్ఫ్ అమెన్మెంట్ బిల్లు ను ఉపసంహరించుకోవాలి



*కోదాడ, మార్చి 28, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ అమెన్మెంట్ యాక్ట్ బిల్లును ఉపసంహరించుకోవాలని మోలానా అబ్దుల్ ఖాదీర్ రషాది,ముఫ్తీ అతార్ మోలానా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని అన్ని మసీదుల్లో ఆల్ ఇండియా ముస్లిం పర్స నల్ లా బోర్డు పిలుపు మేరకు చేతులకు నల్ల రిబ్బన్ పట్టీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ప్రార్థనలు చేశారు. అనంతరం పట్టణ ప్రధాన రహదారి పై వందలాది మంది ముస్లింలు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న లౌకికవాద వ్యతిరేక చర్యలు అన్నింటిని లౌకిక వాదులు ఖండించాలన్నారు. ప్రభుత్వం బిల్లు ను ఉపసంహరించుకోకపోతే యావత్ భారతదేశంలోని ముస్లిం సోదరులంతా ఉద్యమిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు నయీమ్ భాయ్, మహిమూద్, మజాహార్, మహమ్మద్ సాబ్, మునీర్, అలీ బాయ్, అబ్బు, ఆసిఫ్, అల్తాఫ్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీలో ఉద్యోగం సాధించిన కరివిరాల వాసి

*)నడిగూడెం, మార్చి 28, ప్రభాతవార్త:*



నడిగూడెం మండల కరివిరాల గ్రామానికి చెందిన కురిపాటి రాములు,ఉప్పమ్మ దంపతుల కుమారుడు కురిపాటి నరేష్ ఆర్మీలో ఉద్యోగానికి సెలెక్ట్ అయ్యారు.రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలో గల జిఎంసి బాలయోగి అథ్లెటిక్స్ స్టేడియం 2024 సంవత్స రంలో నిర్వహించిన రిక్రూట్మెంట్ ఫలితాలను శుక్రవారం ప్రకటించిన ఫలితాలలో నరేష్ ఆర్మీలో అగ్నివీర్ జనరల్ కేటగిరి ఉద్యోగానికి సెలెక్ట్ అయ్యారు.గ్రామానికి చెందిన నరేష్ ఆర్మీలో ఉద్యోగానికి సెలెక్ట్ కావడంతో కుటుంబ సభ్యులు,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



*నడిగూడెం, మార్చి 28, ప్రభాతవార్త:*

మంత్రి ఉత్తమ్ దంపతుల కృషితో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని కేశవాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కటికల పుల్లయ్య అన్నారు. కేశవాపురానికి మంజూరు అయిన ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఐదు లక్షల రూపాయలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అర్జున్ రావు, తుమ్మల సుబ్బారావు, అంజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముస్లింల నిరసన



*నడిగూడెం, మార్చి 28, ప్రభాతవార్త:*

వర్ఫ్బ బోర్డు సవరణ బిల్లు 2024 వ్యతిరేకంగా ముస్లిం లందరూ శాంతియుత నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించాలని ఆల్ ఇండియా ముస్లిం పర్స నల్ లా బోర్డు(ఎ ఐ ఎంపీ ఎల్ బి )పిలుపునిచ్చింది. ఈ మేరకు మండల కేంద్రంలో గల మక్కా మస్జిద్ మరియు మదీనా మస్జిద్ ల వద్ద శుక్రవారం జుమా నమాజ్ సందర్భంగా నిరసనలో భాగంగా చేతికి నల్ల బ్యాడ్జి లు ధరించి ముస్లిం హక్కులను పరిరక్షి ంచాల్సిన అవసరం ఉందని నిరసనవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మక్కా మసీద్ సదర్ ఎస్ కే రియాజ్, జానీ మియా, నజీర్, సుభాని,పాషా, అక్రమ్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



*కోదాడ మార్చి 28, ప్రభాతవార్త:*

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ప్రాంగణ ఎంపికలలో 16 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ పి గాంధీ శుక్రవారం తెలిపారు.రైన్ ఎక్స్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపిక పరీక్షలలో 16 మంది తమ విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపిక అయిన వారికి వార్షిక వేతనం ఏడు లక్షలు ఉంటుందన్నారు. ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నీల సత్యనారాయణ , కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు లు అభినందించారు. డిసెంబర్లో జరిగిన ఈ డ్రైవ్ లో 16 మంది సెలెక్ట్ అయిన, ఏప్రిల్ పదో తారీఖున కంపెనీలో జాయిన్ అవ్వాలి అని కంపెనీ హెచ్చ ఆఫర్ లెటర్స్ మెయిల్ ద్వారా పంపారు. ఈ ప్రాంగణ ఎంపికలకు ఎంపిక కావడానికి కృషి చేసిన ప్లేస్మెంట్ ఆఫీసర్ అజాజ్ మరియు అధ్యాపకులను కళాశాల యాజమాన్యం అభినందించింది

## క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం అవుతుంది

*కోదాడ, మార్చి 28, ప్రభాతవార్త:*



బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్స్ పేదల కొరకు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష కేంద్రాన్ని డి ఎం హెచ్ ఓ కోటాచలంతో కలిసి ఆమె సందర్శించి మాట్లాడారు. పేదలు వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం, ఖర్చులు భరించలేని వారికి అత్యాధునిక సౌకర్యాలతో కోదాడలో మొబైల్ వాహనం ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ ఆరోగ్య సేవలు అందించడం సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం పరీక్షల గురించి అక్కడ ఉన్న డాక్టర్లను సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మన శరీరంలో జరిగే మార్పులను గమనించుకుంటూ తరచూ డాక్టర్లను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కాగా ఈ వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రంలో 300 మంది వరకు క్యాన్సర్ పరీక్షలు చేయించుకున్నట్లు డిఎంహెచ్వో కోటా చలం తెలిపారు. ఈ కార్యక్రమంలోపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ ్మనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు,హాస్పిటల్ సూపరింటెంట్ దశరథ, డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోరి, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఆదిత్య, డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## నడిగూడెం కోట సందర్శన



*నడిగూడెం, మార్చి 28, ప్రభాతవార్త,:*

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు శుక్రవారం నడిగూడెం రాజావారి కోటను సందర్శించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థులు కోటను సందర్శించి చరిత్రను తెలుసుకున్నారు. గ్రంథాలయము, గార్డెన్,108 అడుగులు కలిగిన జాతీయ జెండా, అదేవిధంగా జాతీయ జెండా రూప కల్పన గడిలో జరిగిన విషయాన్ని న్యాయవాది, డాక్రి నిర్వాహకులు కె. జితేంద్ర బాబు విద్యార్థులకు వివరించారు. కోట చరిత్రను తెలుగు సాహిత్యం ప్రాధాన్యతను తెలియజేశారు. కోటలో ఉన్న గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన పుస్తకాలకు సంబంధించి సమాచారాన్ని అందించారు. నడిగూడెం రాజా రాజా నాయని వెంకట రంగారావు, కొమర్రాజు లక్ష ్మణరావు , పింగళి వెంకయ్య తదితరుల చరిత్రను వివరించారు. గడి చరిత్రను తెలియజేశారు. విద్యార్థులు క్షేత్ర పర్యటనలో విజ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. అదేవిధంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అమలు చేస్తున్న విద్యా విధానాన్ని క్షేత్ర పర్యటనలో పరిశీలించారు. క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులు కొత్త విషయాలను అవగాహన చేసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సునీత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సహకార సంఘ అభివృద్ధికి కృషి : బజ్జురి



*చిలుకూరు మార్చి 28 ప్రభాతవార్త*

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు మరియు రైతుల సహకారంతో కృషి చేస్తానని బేతవోలు సొసైటీ చైర్మన్ బజ్జురి రవీందర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని బేతవోలు పిఏసిఎస్ లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు రైతుల సంక్షేమం కోసం రుణాలు ఎరువులను సకాలంలో అందిస్తున్నామన్నారు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సురవతో సొసైటీ కొత్త భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు ఎల్ టి లోన్ రూ. ఐదు లక్షల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు ముందుగా 65వ వార్షిక మహాజన నివేదికను కార్యదర్శి సయ్యద్ పాషా సమావేశంలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తాళ్లూరి ప్రసాదు పండ్ల శ్రీనివాసు శ్రీనివాస్ రెడ్డి మరియమ్మ పాయలి కృష్ణయ్య సత్యనారాయణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు

*నడిగూడెం, మార్చి 28, ప్రభాతవార్త:*

జిల్లాలో శుక్రవారం 10వ తరగతి భౌతిక శాస్త్రం పరీక్ష ప్రశాంతంగా జరిగింది.11,912 మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను 11,885 మంది విద్యార్థులు హాజరు కాగా 27 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. 36 మంది ప్రైవేటు విద్యార్థులకు గాను 31 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఐదుగురు విద్యార్థులు హాజరు కాలేదు. జిల్లా విద్యాశాఖ అధికారి తో పాటు నాలుగు స్క్వాడ్ బృందాలు జిల్లాలోని 25 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఎక్కడ మాల్ ప్రాక్టీస్ చేయడం లేదని పకడ్బందీగా పరీక్షలు జరుగుతున్నాయన్నారు.

# స్థానిక సమస్యలను పరిష్కరించాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

*బీబీనగర్, మార్చి 28 ప్రభాతవార్త:*



ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని, మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్ ఐ ప్రియాంక కు పలు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, రెట్టింపు పెన్షన్, ప్రతినెలా ప్రతి మహిళకు 2500/ రూపాయలు, ఇంటర్ పైబడిన విద్యార్థినిలకు స్కూటీలు, రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని అన్నారు. ఆస్తి పన్ను చెల్లించిన ఇండ్ల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, విజిపి వెంచర్ లో గ్రామపంచాయతీ ఆస్తి నాలుగు ఎకరాల భూమిని విక్రయించిన వారిపై అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏడెనిమిది సంవత్సరాలుగా అర్ధాంతరంగా ఆగిపోయిన రుద్రవెల్లి నుండి జూలూరు కు వెళ్లే మూసి పై బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. లెప్రసీ కాలనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మధ్యన ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ ను జనావాసాలకు దూరంగా తరలించాలని అన్నారు. చెరువులోకి డ్రైనేజీ వాటర్ ను వదలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బస్వాపురం రిజర్వాయర్ నుంచి వడపర్తి కత్వను నింపి అక్కడినుండి జైనపల్లి, బీబీనగర్ చెరువులను గోదావరి జలాలతో నింపాలని డిమాండ్ చేశారు. స్వంత భవనాలు లేని అంగన్వాడీ సెంటర్స్ కు అన్నింటికీ స్వంత భవనాలు నిర్మించాలని అన్నారు. పారిశ్రామిక కేంద్రమైన బీబీనగర్ లో ఈఎస్ఐ డిస్పెన్సరీ, లోకల్ ఆఫీసులకు స్వంత భవనాలు నిర్మించాలన్నారు. పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టుటకు యాజమాన్యాలు కట్టుదిట్టమైన చర్యల కోసం ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మాణం చేసుకోవాలని అన్నారు. పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్, మండల కార్యదర్శివర్గ సభ్యురాలు పొట్ట యాదమ్మ, మండల కమిటీ సభ్యులు రేసు రామచంద్రారెడ్డి, మాదారం శివకుమార్, నాయకులు పంజాల జంగయ్య, కుమ్మరి రాజు, బండ యాదగిరి, గద్దె యాదగిరి బండ శ్రీనివాస్, పోరుబోతుల గణేష్, చినాల శ్రీశైలం, గజ్జెల ఎట్టయ్య, చినాల సాయిలు, ముసిరిగాని పోచమ్మ, ధరావత్ కిషన్, కట్ట నాగమణి, కుమ్మ సారమ్మ, కట్ట మంగమ్మ, లీలావతి, యశోద, షేక్ జుబేర్, రవి, కాటేపల్లి బాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చాలన్న బిజెపి దురాలోచనను ప్రజలు వ్యతిరేకించాలి

*బీబీనగర్, మార్చి 28 ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగాన్ని మార్చాలన్న బిజెపి అగ్ర నాయకుల దురాలోచనను ప్రజలు వ్యతిరేకించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ లు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ మండల ప్రిపరేటరీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, జాతిపిత మహాత్మా గాంధీ ని బిజెపి ప్రభుత్వం అవమానిస్తున్న తీరును గ్రామ గ్రామాన ప్రజలకు తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశంతో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు తెలిపారు. దేశం కోసం మహాత్మా గాంధీ పోరాడిన తీరును ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీ ఎస్సీ ఎస్టీ అనగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. గాంధీ గారి నేతృత్వంలో ఎదిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి ఈ కార్యక్రమాన్ని తెలియపరుస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, నాయకులు బండారు ఆగమయ్య గౌడ్, కురిమిళ్ళ రాజేశ్వర్ గౌడ్, గూడరు నిఖిల్ రెడ్డి, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, జంగయ్య గౌడ్, నరేందర్ రెడ్డి, కడెం రాజేష్ బాబు, బద్ధం వాసుదేవ రెడ్డి, కొలను నిఖిల్ రెడ్డి, సోమ శివ, దేశం విజయ్ గౌడ్, ఉప్పలంచి శ్రీకాంత్ గౌడ్, శ్రీశైలం, బాలరాజు, పాలకూర శ్రీనివాస్, బాలయ్య, శంకర్, వెంకటేష్, వర్మ సాయినాథ్, వినోద్ నాయక్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల ప్రజా సమస్యలు పరిష్కారమయ్యేదాకా సిపిఎం పోరాటం ఆపదు

*రామన్నపేట, మార్చి 28 ప్రభాతవార్త*



రామన్నపేట మండలంలోని ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పోరాటం ఆపదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. మండల సమగ్రాభివృద్ధి ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆరు రోజులుగా ఈ నెల 24 నుండి మొదలైన సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర శుక్రవారం ముగింపు సందర్భంగా వచ్చిన ప్రజా సమస్యలపై స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మండల వ్యాప్తంగా ప్రజలు, సిపిఎం శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రామన్నపేట పాత నియోజకవర్గంగా, పాత తాలూకాగా వెలసిల్లి ఇప్పుడు మండలంగా మాత్రమే ఉండి అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని గుర్తు చేశారు. నూతనంగా ఏర్పాటయ్యే నియోజకవర్గాల పునర్విభజనలో రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శిదిలావవస్థకు చేరిన ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మారుస్తామని దశబ్ద కాలంగా ప్రభుత్వాలు చెబుతూ కాలమెల్లదీస్తు వస్తున్నాయని, కనీస సౌకర్యాలు లేవని వెంటనే నూతన భవనం నిర్మించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. వీటితో పాటు గ్రామాల్లో పేరుకుపోయిన అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేసేందుకు చొరవ చూపాలని లేని పక్షంలో రామన్నపేట మండల ప్రజలను గ్రామాల నుండి వేలాదిమందిని సమీకరించి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సిరిపురం గ్రామంలో సిపిఎం పాదయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి అమలు చేయడంలో విఫలమవుతున్నారు. .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, పాదయాత్ర సారధి జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్, బొడిగే రజిత, వేముల సైదులు, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ, శానగొండ రాము, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నగేష్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి నాగటి ఉపేందర్, నీల ఐలయ్య, సిరిపురం శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టోగ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక

*తిరుమలగిరి మార్చి 28 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి, జిల్లా కోశాధికారి లాలు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సుంకరి సుధీర్, ఉపాధ్యక్షులు పర్శరాములు, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి సన్నీ, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ఫోటో గ్రాఫర్ లు కిష్టు నాయక్, శ్రీరాములు, నారాయణ, శ్రీను, శంకర్ మండలంలోని ఫోటో గ్రాఫర్ లు పాల్గొన్నారు.



# భువనగిరి




# ప్రిల్ మాసం నుంచి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ

*భువనగిరి, మార్చి 28 ప్రభాతవార్త:*



ఏప్రిల్ నెల నుంచి రేషన్ షాపుల ద్వారా రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా రెవిన్యూ అదనప కలెక్టర్ జి వీరారెడ్డి అన్నారు. 2024 25 పంట కాలం లో సన్నరకం ధాన్యం క్వింటాలు ఒక్కోటికి కనీస మద్దతు ధరకు అదనంగా రూ.500/ చొప్పున బోనస్ చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వం ఇపుడు ఏప్రిల్ 2025 నుండి రేషన్ షాపులలో ఖచ్చితంగాసన్నబియ్యం మాత్రమే పంపిణీ చేయుటకు మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. ఇందుకు సంబందించి జిల్లాలో 2,03,193 ఆహార భద్రత కార్డులు ఉండగా వాటిలో 6,37,964 లబ్దిదారులకు, 13,711 అంత్యోదయ ఆహార భద్రత కార్డులు ఉండగా, వాటిలో 38,224 లబ్దిదారులు ఉన్నారన్నారు. జిల్లా పరిధిలో మొత్తం 2,16,904 రేషన్ కార్డులు ఉండగా, వాటిలో 6,76,188 లబ్దిదారులు ఉన్నారన్నారు. అందుకు గాను ఏప్రిల్ మాసం పంపిణీ నిమిత్తం 100 శాతం సన్నబియ్యం కేటాయింపు అనగా 4307.669 మెట్రిక్ టన్నుల కేటాయింపు లు చేయటం జరిగిందన్నారు.

# బంగారు పతకాలు సాధించిన జీనియస్ విద్యార్థులు

*భువనగిరి రూరల్ మార్చి 28 ప్రభాతవార్త*



:పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల లో దాగి ఉన్న ప్రతిభ వెలికి వస్తుందని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. జనవరి మాసంలో ప్రకటించిన ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల ఫలితాలలో పాఠశాలకు చెందిన 29 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్వాహకులు అందజేసిన గోల్డ్ మెడల్స్, ప్రశంస పత్రాలు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి, చైర్మన్ పడాల శ్రీనివాస్, డైరెక్టర్ తోట శ్రీధర్ ల ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్థాయిలో జరిగే పోటీ పరీక్షల్లో మా పాఠశాల విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి లెవల్, రెండో లెవెల్ లో ఎంపికై పోటీల్లో పాల్గొని బంగారు ఫలితాలు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యతో పాటు అన్ని రంగాలలో విద్యార్థులను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి స్వర్ణలత, ఏవో రవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాలుగు రోజులు మార్కెట్కు సెలవు.

*తిరుమలగిరి మార్చి 28 ప్రభాతవార్త.*

సమస్త రైతు సోదరులకు వ్యాపారస్తులకు గుమస్తాలకు మరియు కార్మికులకు తెలియజేయ విషయం ఏమనగా తేది:29 అనగా శనివారం రోజు అమావాస్య సందర్భంగా సెలవు తేది30 అనగా ఆదివారం రోజు ఉగాది పండుగ మరియు వారంతపు సెలవు తేదీ 31 సోమవారం మరియు తేదీ 01 రంజాన్ పండుగ సందర్భంగా సెలవులు మొత్తం మార్కెట్ యార్డుకు నాలుగు రోజులు సెలవులు కావున ఇట్టి విషయాన్ని రైతు సోదరులు మరియు వ్యాపారస్తులు గమనించి మార్కెట్ యార్డ్ కు ఎలాంటి సరుకులు తీసుకురాకూడదు. ఇట్టి సెలవు రోజుల్లో మార్కెట్ గేటు తీయబడదు. మార్కెట్ తిరిగి పునప్రారం తేది02 బుధవారం రోజున ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు సరుకులను అనుమతించి క్రయవిక్రయాలు జరుపబడును. కావున ఇట్టి విషయాన్ని వ్యాపారస్తులు మార్కెట్స్ సోదరులు గమనించవలసిందిగా ఆయన తెలిపారు

# సైదులు నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన టీపీటీఎఫ్ బాధ్యులు..

కూసుమంచి, మార్చి 28 (ప్రభాతవార్త) :

టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీ. వెంగళ్ రావు తండ్రి సైదులు నాయక్ దశదినకర్మ సందర్భం గా వారి స్వగ్రామం తుమ్మలతండాకు టీపీటీఎఫ్ బాధ్యులు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి సానుభూతిని తెలియజేశారు. టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ వెంగళరావు ఎక్కడో మారుమూల గిరిజన తండాలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంత ఉన్నత పదవిలోకి రావటం గొప్ప విషయం అని అన్నారు. అలాగే ప్రస్తుత ప్రభుత్వం విద్యాకమిషన్ ద్వారా గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి పేదవారికి విద్యను దూరం చేయాలని ప్రయత్నం చేయడము చాలా దుర్మార్గమైన చర్య అని వెంటనే ప్రభుత్వం తన ఆలోచనలను విరమించి ప్రతి గిరిజన తండలో, ప్రతి గూడెంలో ప్రతి ఊరిలో ప్రభుత్వ పాఠశాలలను కొనసాగిచాలని వాటికీ కావలసిన మౌలిక వనరులు సమకూర్చి ప్రతి పేద పిల్లలవాడికి నాణ్యమైన విద్యను వారి స్వగ్రామాలలోనే అందించేలా ప్రభుత్వం ముందుకు పోవాలని లేనియెడల టీపీటీఎఫ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. రాష్ట్రకార్యదర్శి ఎస్. విజయ్ మాట్లాడుతు ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనె విడుదల చేయాలని, రిటైర్మెంట్ అయినా ఉద్యోగాల ఆర్థిక పరమయిన బిల్లులు వెంటనే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏవీ నాగేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా కమిటీబాధ్యులు, వివిధ మండలశాఖ బాధ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ కూసుమంచి మండల బాధ్యులు, పాల్గొన్నా

## తుంబూరిని కలసిన జర్నలిస్ట్ బృందం..



కూసుమంచి, మార్చి 28 (ప్రభాతవార్త) :

రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణం సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ని కూసుమంచి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెండ్ర అంజయ్య ఆధ్వర్యంలో జర్నలిస్ట్ బృందం శుక్రవారం ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ... తాము మండలంలో ప్రస్తుతం జర్నలిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న వారందరి తో కలిసి ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందని కూసుమంచి లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకున్నామని దాని ప్రారంభోత్సవానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ముఖ్య అతిథిగా ఆహ్వానించగా వెంటనే తుంబూరు దయాకర్ రెడ్డి స్పందిస్తూ... నూతన కమిటీ కి అభినందనలు తెలిపి, త్వరలో ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి సంబంధించిన వివరాలను తెలుపుతనని అలాగే మీరు మంచి కథనాలను ప్రజలకు అందించాలని కోరారు. అనంతరం దయాకర్ రెడ్డిని జర్నలిస్టులంతా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు అంజయ్య, గోవిందరెడ్డి, శ్రీనివాస్, నాగార్జున, వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీను, బ్రాహ్మాచారి, రమేష్, నాగేశ్వరావు తదితరులు ఉన్నారు

## గోపాల్ రెడ్డికి నివాళులర్పించిన భీమిరెడి

కూసుమంచి, మార్చి 28 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్, ముదిరెడ్డి గోపాల్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చనిపోయిన గోపాల్ రెడ్డి పార్థిక దేహానికి నివాళులర్పించారు. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని వారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మట్టే గురవయ్య, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, స్థానిక మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి, మారోజు భీష్మాచారి, గొల్లపూడి వీరన్న, దామోదర్, సుధీర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని నివాళులర్పించారు.

# గ్రామాల అభివృద్ధికోసం ఎమ్మెల్యే కృషి అభినందనీయం

## ...కాంగ్రెస్ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి



మునుగోడు,28మార్చి,ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధికోసం స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే సహకారంతో ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులకింద మంజూరు అయిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మునుగోడు మండలంపై ప్రత్యేక శ్రద్ధవహిస్తూ నీటి ఎద్దడి నివారణకు ప్రతి గ్రామంలో బోర్లు వేయిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉగాది పండుగనుంచి తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ రేషన్ దుకాణాలద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నాగ సాధు, కొంక శంకర్, ఉప్పరబోయిన నరసింహ, బి. లాలు, బేతరాజు సత్తయ్య, కె. చంద్రయ్య, జి. యాదయ్య, రమేష్, పరమేష్, జి. వెంకన్న, సైదులు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణి ఓ యజ్ఞం



నాంపల్లి,28మార్చి,ప్రభాతవార్త:

చౌక దుకాణాలకు సన్నబియ్యం నిల్వలు సాధ్యమైనంత త్వరితగతిన చేరాలని పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిటి మాచన రఘునందన్ ఆదేశించారు. శుక్రవారం ఆయన నాంపల్లి పౌరసరఫరాల సంస్థ గిడ్డంగిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏ రేషన్ దుకాణంలోకూడా సన్నబియ్యం స్టాక్ రాలేదు, అందలేదు అన్న ఫిర్యాదులు రావద్దని గిడ్డంగి బాధ్యుడిని హెచ్చరించారు. మొత్తం అన్ని రేషన్ దుకాణాలకు నూటికి నూరుశాతం నిల్వ చేరాలని , ఈ మేరకు గుత్తేదారు స్టాక్ రవాణా చేయాలని స్పష్టం చేశారు. ఆదివారం పండుగరోజు కూడా పని చేస్తే ప్రజలకు సన్నబియ్యం ఖచ్చితంగా టైమ్‌కు అందుతుందని, అలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తనిఖీలో సిఎస్ ఆర్ఐ కొట్టె వెంకటేష్ పాల్గొన్నారు.

## చెరకు సాగులో యాంత్రీకరణ పద్ధతులను పాటించండి

నేలకొండపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:

చెరకు పంట సాగులో యాంత్రీకరణ పద్ధతులను రైతులు పాటించి చెరకు అధిక దిగుబడులు సాధించాలని మధుకాన్ షుగర్స్ అసిస్టెంట్ వైస్‌ప్రసిడెంట్ వై. కోటయ్య, సిడిసి చైర్మన్ వై. సూర్యనారాయణరెడ్డి వెల్లడించారు. కూలీల కొరత కారణంగా రైతులు అందరూ యాంత్రీకరణ దిశగా అడుగులు వేయాలని వారు చెప్పారు. శుక్రవారం అమ్మగూడెం గ్రామం వద్ద గల మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ నందు స్థానిక చెరుకు అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో చెరకు యాంకతీకరణలో భాగంగా జోన్ లోని 10మంది ఔత్సాహిక రైతులకు ఆధునిక పనిముట్లు అయిన బోదెల సెట్లును సిడిసి చైర్మన్ వై. సూర్యనారాయణరెడ్డి, ఖమ్మం అసిస్టెంట్ కేన్ కమీషనర్ రవీందర్‌రావు చేతుల మీదుగా పంపిణీ చేసారు. అలాగే, దూరపు చాళ్ళ పద్దతుల్లో చెరకు నాటి అంతర పంట సాగు చేసిన ఇద్దరు రైతులకు ప్రోత్సాహకంగా ఒక్కోక్కరికి రూ. 5వేలు నగదు చొప్పున చెక్కులను పంపిణీ చేసారు. రాభోయే రోజులలో మరింత మంది రైతులు ఈ పద్దతులను అవలంభించి ప్రోత్సాహకాలను పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిడిసి డైరక్టర్‌లు గుదిమళ్ళ మధు, కే. కృష్ణారావు, సిడిసి మాజీ చైర్మన్‌లు యాసా విష్ణువర్ధన్‌రెడ్డి, నెల్లూరి లీలాప్రసాదు, కేన్‌హెడ్ కే. అప్పారావు, కేన్ సిబ్బంది పాల్గొన్నారు.,

# ధ్వజస్తంభ ప్రతిష్టాపన కరపత్రం ఆవిష్కరణ



చింతపల్లి,28మార్చి,ప్రభాతవార్త:

చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామంలోని శ్రీ వన మైసమ్మ ఆలయంలో ఏప్రిల్ 2న నిర్వహించబోయే ధ్వజస్తంభ ప్రతిష్టాపన కరపత్రాలను, వాల్ పోస్టర్‌లను శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయకమిటి సభ్యులు బాలునాయక్‌ను శాలువాతో సన్మానించి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఘనంగా జరుపబోయే ఈ పవ్రిత్ర వేడుకకు అందరూ హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అమ్మవారి ఆశిస్సులతో గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ దొంతం సంజీవరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఎరుకల వెంకటయ్యగౌడ్, గుండ్లపల్లి నరసింహారెడ్డి, పోలేపల్లి రాంనగర్ మాజీ ఎంపిటిసి శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ కొప్పుల జంగయ్యగౌడ్, మాజీ డైరెక్టర్ దుబ్బాకల మదార్‌గౌడ్, గుడి చైర్మన్ సిద్ధగోని కృష్ణగౌడ్, కొప్పుల యాదయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మునుకుంట్ల శేఖర్‌గౌడ్, జంగిటి శీను, ఊరుకొండి యాదగిరిగౌడ్, ముద్ద మల్లేష్‌గౌడ్, దొంతగోని యాదయ్యగౌడ్, పాల్గొన్నారు.

## దావత్-ఏ-ఇఫ్తార్



చింతపల్లి,28మార్చి,ప్రభాతవార్త:

రంజాన్‌మాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం దావత్-ఏ-ఇఫ్తార్ విందును శుక్రవారం ముస్లిం మైనార్టీ కమిటీహాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముస్లిం పుర ప్రముఖులు, నాయకులు, అధికారులు హాజరయ్యారు. మొదటగా ఉపవాసదీక్ష విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం, సహనానికి ప్రతీక అని , సమాజంలో ఐక్యత, ప్రేమ పెంపొందించే పర్వదినమని తెలిపారు. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమాకాంత్‌శర్మ, డిప్యూటి తహసీల్దార్ ఆర్షద్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపిటిసి నల్లవెల్లి సదానందం, మాజీ ఉప సర్పంచ్ సలీం, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్‌పాషా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి ఖాలేద్, పాల్గొన్నారు.

## నల్ల బ్యాండ్‌లతో ముస్లింల నిరసన



చింతపల్లి28మార్చి,ప్రభాతవార్త:

వర్ఫ్ సవరణబిల్లు 2024కి నిరసనగా రంజాన్ చివరి శుక్రవారం ఆల్విదా జుమానాడు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు(ఏఐఎంపిఎల్‌బి) పిలుపు మేరకు మండల కేంద్రంలోని ముస్లింలు ఉపవాసదీక్ష విరమణ సమయంలో చేతికి నల్లబ్యాండ్లు ధరించి శాంతియుతంగా , మౌనంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు మాట్లాడుతూ వర్ఫ్ సవరణబిల్లు, మసీదులు, ఈద్గాలు, మర్సాలు, దర్గాలు, ఖాన్టాలు, స్మశానవాటికలు, ధార్మిక సంస్థలను లాక్కునేందుకు ఉద్దేశించిన కపట కుట్రగా పేర్కొన్నారు. ఈ బిల్లును వ్యతిరేకించడం దేశంలోని ప్రతి ముస్లిం బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రౌఫ్‌హుస్సేన్, సలీం, రియాజ్, ముంతాజ్, ఖలేద్, యాసీన్‌బాబా, షాబుద్దీన్, బాబుజాని, రషీద్, అస్గర్, అజార్, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి కేటాయించాలి

**-రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనం దొంతి**

**-పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**



*నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో కంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాలని చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి కేటాయించాలని పిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నో వ్యాయ ప్రయాసాలు ఒడిదుడుకులను అనుభవిస్తూ నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటి చైర్మన్‌గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసి పిసిసి సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి నిబద్ధత క్రమశిక్షణ కమిట్మెంట్‌కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ ఎదుగుదల కోసం జీవితాన్ని దార పోసి పార్టీ కోసం అహర్నిషలు కష్టపడి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వర్యులు డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వారు చేపట్టిన పాదయాత్రలో చెరుకైన పాత్రపోషించి 2004 శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల పొత్తులో భాగంగా నర్సంపేట టికెట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించితే కలత చెందకుండా కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌ను ఏకతాటిపై నడిపించి లక్ష్మారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించాడని 2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేసి కొద్దిపాటి తేడాతో ఓటమి చెందినప్పటికి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారని 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంతి మాధవరెడ్డికి టికెట్ కేటాయించకుండా మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల, నియోజకవర్గ ప్రజల బలమైన కోరికతో స్వతంత్ర్య అభ్యర్థిగా భరిలో నిలిచి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర వ్యాప్తంగా దొంతి మాధవరెడ్డి ప్రభంజనం సృష్టించారని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేతు నీతిమాలిన రాజకీయాలు చేస్తూ పదవుల కోసం జంపు జిలానిలుగా మారి టిఆర్ఎస్ పార్టీలో పిరాయింపులకు పాల్పడుతుంటే అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్వతంత్ర ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించినప్పటికి పదవులు ఇస్తామని కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఆఫర్లు చేసిన ఆశపడకుండా కాంగ్రెస్ పార్టీని వీడకుండా మాతృ పార్టీపై ప్రేమతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో ఢిల్లీలో చేరి తన రాజకీయ నిబద్ధతను చాటుకోవడం జరిగిందని గుర్తు చేశారు. 2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తూ అప్పటి అధికార పార్టీ ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన నిఖర్సుగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చి గొప్ప నాయకుడు దొంతి మాధవరెడ్డి. 2018 ఎన్నికల ముందు టిపిసిసి అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్రలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముందుండి నిర్వహిస్తూ ముందుకు నడపారన్న విషయాన్ని గుర్తు చేశారు. 2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ కోసం నిలబడే వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడని దాదాపు నర్సంపేట నియోజకవర్గం ఏర్పడి 45 ఏళ్ల చరిత్రలో చేతి గుర్తుపై గెలిచి చరిత్ర తిరగరాశాడన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అదిష్టానం పార్టీలు పిఅాయింపులు చేసిన వారికి కొత్తగా వివిధ పార్టీల నుండి పదువుల కోసం పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులను ఇవ్వడం వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగులు చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని గుర్తించి మంత్రి పదవి ఇవ్వకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌ను నిరాశకు గురి చేయడం సరికాదని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో రాజకీయ నిబద్దతకు నిర్శనం సీనియార్టీ సమర్థత అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలను పార్టీని కంటికి రెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవిని కట్టబెట్టి కాంగ్రెస్ పార్టీ వీడకుండా టిఆర్ఎస్ పార్టీ ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన నాటి త్యాగాన్ని గుర్తించి మంత్రి పదవి ఇచ్చి గౌరవించి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారికి న్యాయం జరుగుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పనిచేసిన ప్రతి నాయకుడికి న్యాయం చేకూరుతుందనే నమ్మకాన్ని కల్పించడంతో పాటు పార్టీని నమ్ముకొని దశాబ్ధ కాలంగా పార్టీ కోసం ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఇచ్చి నర్సంపేటకు మంత్రి పదవి వస్తుందని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు న్యాయం చేయాలని ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షినటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ విజ్ఞప్తి జరుగుతుందని అన్నారు.

## అయ్యప్ప వాడలో ముందస్తు ఉగాది సంబరాలు

*కాటారం, మార్చి 28, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల అయ్యప్ప వాడలో శుక్రవారం మహిళలందరూ ముందస్తుగా ఉగాది పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అందరూ సేకరించిన సామాగ్రిని పడకంటి అంజలి ఇంటి వద్ద నుండి శ్రీహర్షిత డిగ్రీ కలశాల వరకు తీసుకు వెళ్లి కళశాలలలో పద్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తయారు చేసి మహిళంతా భక్తిశ్రద్ధలతో పాటలు పాడి, పూజలు నిర్వహించిన అనంతరం ఉగాది పచ్చడి, భక్ష్యాలను అందరూ స్వీకరించడంతో పాటు పంచారు. ఒకరికొకరూ ఉగాది శుభాకాంక్షలను తెలుపుకున్నారు. కార్యక్రమం నిర్వహించిన పడకంటి అంజలికి పలువురు అభినందనలు తెలిపారు. అదేవిధంగా కార్యమ్రంలో పాల్గొన్న వారికి, కార్యక్రమానికి సహకరించిన మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్‌కి, సహకరించిన ప్రతి ఒక్కరికి కార్యక్రమ నిర్వాహకురాలు పడకంటి అంజలి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అయ్యప్పగుడి అమ్మగారు దండూరి పద్మ, రామగి శ్రీదేవి, లక్కాకుల మాధవి, కుంభం రాజేశ్వరి, పడకంటి అంజలి, కవ్వాల కళ, మొగిలి స్వప్న, సాంబ్రాతి స్వప్న, కలికోట కల్పన, నడిపెల్లి సంధ్య, అయించ లహరి, భీమారపు పద్మ, దారం జ్యోతి, కముటాల రాధ, అందె సంధ్య, సంతోషం సంధ్య, తాటి విజయ, శనిగరం సుజాత, మద్ది సుజాత, మద్ది నీరజ, బీరెల్లి పావని తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సక్రమంగా బియ్యం అందేలా చూడాలి

**-కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు**

*కాటారం, మార్చి 28, ప్రభాతవార్త*

లబ్దిదారులకు సక్రమంగా బియ్యం అందేలా చూడాలని రేషన్ డీలర్‌లను కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు ఆదేశించారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో తహశీల్దార్ నాగరాజు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం రేషన్ లబ్దిదారులకు సన్నం బియ్యం పంపిణీ చేయాలనే లక్ష్యంతో అందిస్తున్న బియ్యం సరఫరాలో రేషన్ డీలర్లు తగు సూచనలు పాటించాలని తెలిపారు. బియ్యం సరఫరాలో లబ్దిదారులకు సక్రమంగా పంపిణీ చేయడంతో పాటు పారదర్శకత పాటించాలని అన్నారు. డీలర్ల షెడ్యూల్ సమయాల ప్రకారంగా రేషన్ దుకాణాలను నిర్వహించాలని సూచించారు. రేషన్ దుకాణ డీలర్లు తమయొక్క దుకాణంలో గల నమూనాలో నేమ్ బోర్డు, టైంటేబుల్‌ను ఉంచాలని తదితర సూచనలు చేశారు. నాయబ్ తహశీల్దార్ మార్క రామ్మోహన్ గౌడ్, తదితరులున్నారు.

## అంబరాన్ని అంటిన బద్దిపోచమ్మతల్లి జాతర సంబరాలు

**-జాతరలో ప్రభబండ్ల ఆకర్షణ**

**-ఇతర రాష్ట్రాల నుండి సైతం వచ్చిన భక్తులు**

**-బోనాల జాతరలో కిక్కిరిసిన బోల్లోనిపల్లి**

*నల్లబెల్లి, మార్చి 28, ప్రభాతవార్త*



ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పాల్గుణమాసంలో వచ్చే గురు, శుక్ర, శనివారాల్లో జరిగే బద్దిపోచమ్మ జాతర రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం బోల్లోనిపల్లి శివారు పోచంపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతుందని ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని బద్దిపోచమ్మ దేవాలయం ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో ఉండగా మరొకటి నల్లబెల్లి మండలం బోల్లోనిపల్లి గ్రామ శివారు పోచంపల్లి గ్రామంలోని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పూజలందుకునే బద్దిపోచమ్మ మరొకటి ఈ జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పాల్గునమాసం త్రయోదశి సాయంత్రం ప్రారంభమై మరుసటి రోజు చతుర్దశినాడు బోనాల సమర్పణతో అంగరంగ వైభవంగా ఈ జాతర కొనసాగుతుంది. ఈ జాతరకు బోల్లవారి ఇంటి ఆడపడుచు కూన ఇంటి పేరుగల దంపతులు ఈ జాతరలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ తరుణంలో శుక్రవారం బద్దిపోచమ్మ జాతరకు సుమారు ఐదు వేల మంది భక్తులు చేరుకొని బద్దిపోచమ్మతల్లిని దర్శించుకోవడంతో పాటు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు జాతరలో ఆకర్షణగా నిలిచాయి. వరంగల్ జిల్లా ప్రజలే కాక మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు సైతం ఈ అమ్మవారిని దర్శించుకోవడానికి వస్తారు. అమ్మవారికి కోళ్లు, పొటేళ్లను సమర్పించడంతో పాటు రైతులు పండించిన పంట సైతం శక్తికొలది అమ్మవారి ఎదుట దుంచి మోకరిల్లి అమ్మవారిని దర్శించుకుంటారు. ఇలా మూడు రోజులు కొనసాగే జాతరలో చివరి రోజు శనివారం అమ్మవారికి పట్టువస్త్రాలు, అమ్మవారిని శాంతింప చేసేందుకు బెల్లం పానకాన్ని సమర్పించి జాతరను ముగిస్తారు. తిరుగువారం మల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బందుమిత్ర సపరివార సహితంగా దేవాలయం ప్రాంగణం చుట్టు వనభోజనాలకు వెళ్లి రాజకీయాలకు, కులకట్టుబాట్లకు అతీతంగా స్నేహపూర్వక వాతావరణంలో భక్తులు సంతోషంగా ఒకరికొకరు పలకరించుకుంటూ ప్రత్యేక భోజనాలు భుజిస్తారు. ఇలాంటి తంతు ఏ ప్రాంతంలో లేదని అమ్మవారి దీవెనెలతో ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రతి రెండేండ్లకోసారి ఈ బద్దిపోచమ్మ జాతర జరుగుతుందని ఇక్కడి ప్రజల, భక్తుల విశ్వాసం.

**-పోలీసుల భారీ ప్రహారా....**

మండలంలోని బోలోనిపల్లి గ్రామ శివారు పోచంపల్లిలో జరిగే బద్దిపోచమ్మ జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ అధికారులు భారీ బందోబస్తుతో ప్రహారా నిర్వహించారు. నర్సంపేట గ్రామీణ సీఐ సాయిరమణ, స్థానిక ఎస్ఐ బి.గోవర్ధన్‌తో పాటు పోలీస్ సిబ్బంది జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతరలో పోలీస్‌శాఖకు సహకరించాలని భక్తులను కోరారు. మొత్తానికి ప్రశాంతంగా బద్దిపోచమ్మ జాతర భక్తుల కిటకిటల మధ్య బోనాల సమర్పణలతో కొనసాగింది.

## న్యాయం చేయాలని ఎస్సీ కమీషన్‌కు ఫిర్యాదు..!

*కాటారం, మార్చి 28, ప్రభాతవార్త*



తమకు అన్యాయం జరిగిన విషయంలో న్యాయం చేయాలని జాతీయ ఎస్సీ కమీషన్ డైరెక్టర్ సునీల్ కుమార్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితుడు రామిళ్ల రాజబాపు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కౌలు రైతు ఆత్మహత్య ఎక్స్‌గ్రేషియా చెక్కుల పంపిణీ జాబితాలో జరిగిన అవకతవకలపై జిల్లా కలెక్టర్‌నీ గత వారం ప్రజావాణీలో వివరణ అడుగగా పూర్తి వివరాలు అర్ధం అయ్యేవిధంగా వెల్లడించాల్సిన కలెక్టర్ దురుసుగా ప్రవర్తించి అసహనం వ్యక్తం చేసినట్లు తెలిపారు. కాగా ఇట్టి విషయమై సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల విషయంలో, ఎక్స్‌గ్రేషియా ఇప్పించాల్సిన విషయంలో న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు ఇవ్వడం జరిగిందని ప్రకటన ద్వారా తెలిపారు.

# మారుమూల గ్రామాలగుండా బస్సు సర్వీసును నడపాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 28



నార్కట్పల్లి పట్టణ కేంద్రం నుండి మునుగోడు వెళుతున్న బస్సు సర్వీస్‌ని మండలంలోని మారుమూల గ్రామాలైన చిన్న నారాయణపురం శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయం,కొండపాక గూడెం,చౌడంపల్లి గ్రామం మీదుగా వెళ్ళేలా చూడాలని చౌడంపల్లి , కొండపాక గూడెం ప్రజలు నార్కట్‌పల్లి బస్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందించారు.శుక్రవారం డిపో మేనేజర్‌ను కలిసిన ఆయా గ్రామ ప్రజలు కొద్ది రోజుల క్రితం తమ యొక్క విన్నపం మేరకు నార్కట్పల్లి మునుగోడు బస్సు పునరుద్ధరించినందుకు ధన్యవాదములు తెలియజేస్తూ ఇంతకు పూర్వం లాగానే ఆ యొక్క బస్సు సర్వీసును కొండపాక గూడెం చౌడంపల్లి గ్రామాలకు రావాలని,ప్రస్తుతం నార్కెట్పల్లి నుండి ఎనుగులదొరి మీదుగా మునుగోడుకి బస్సు సర్వీసు వెళుతున్నది అయితే ఏనుగులదొరి నుండి కొండపాక గూడెంకి రెండు కిలోమీటర్ల దూరంలో కంకర రోడ్డు బస్సు వెళ్ళుటకు వీలుగా ఉందని,ఈ మార్గంలో చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయం కూడా ఉందని,ఈ ఆలయం ఇటీవల వెలుగులోకి వచ్చి నిత్యం భక్తులతో రద్దీగా ఉంటుంది,అదేవిధంగా కిలోమీటర్ దూరంలో కొండపాకగూడెం మరియు చౌడంపల్లి గ్రామాలకు కూడా బస్సు సౌకర్యం అందుబాటులోకి వస్తుంది కావునఈ మూడు స్టేజీలు కలుపుకు పోవడానికి బస్సుకి కేవలం రెండు కిలోమీటర్ల తేడా మాత్రమే ఉంది కావున ఈ మూడు స్టేజీలని బస్సు కల్పించే విధంగా గ్రామ ప్రజలకు,విద్యార్థులకి,స్వయంభు శంభు లింగేశ్వర స్వామి భక్తులకి సౌకర్యవంతంగా అయ్యేవిధంగా చేయగలరని కోరుకున్నారు.ఈ మేరకు ఆయా గ్రామాల ప్రజలు సంతకాలు చేసిన విని పత్రాన్ని ఆయనకు అందజేశారు.

## ఎమ్మెల్యేకు నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అర్చకులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 28



నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశంకు నార్కట్‌పల్లి అర్చక సంఘం వారు ముందస్తుగా శ్రీ విశ్వవసునామ నూతన తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ఈ క్రార్యక్రమంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘంనార్కట్ పల్లి మండల కన్వీనర్ బ్రహ్మశ్రీ గుండేపూడి జనకిరామశర్మ,ఆయన శిష్యుడు సహాయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు తెలిపారు.శుక్రవారం నకిరేకల్‌లోని ఆయన నివాసానికి వెళ్ళి నూతన సంవత్సర పంచాంగం అందజేసి వేదాశీస్సులతో నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో వట్టిమర్తి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు భీష్మాచారి లక్ష్మయ్య స్వామి,గట్టోజు విక్రమ్ శర్మ తిరునగర్ రామమూర్తి,సిలివేరు చక్రయ్య,గిన్నెల రవి, భరత్ శర్మ,రఘునందన్ శేషతల్ప సాయి,నార్కట్‌పల్లి అర్చక బృందం సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### సూర్యగ్రహణ ప్రభావం లేదు...

శనివారం నాడు సూర్యగ్రహణం ప్రభావం మనపై లేదని, ఎలాంటి నియమాలు పాటించడం అవసరంలేదు ఇది మనదేశంలో ఎక్కడ కనిపించదు కాబటి ప్రజలు ఆందోళణ చెందకుండా ఉండాలని, ప్రశాంత వాతావరణంలో ఆదివారం ఉగాది పండుగను, ఎప్రిల్ 6న శ్రీరామనవమి పండుగలను జరుపుకోవచ్చని,అందరికీ ముందస్తుగా ఉగాది శుభాకాంక్షలు తెలిపారు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నార్కట్‌పల్లి,నెమ్మాని,మాదవ యాడవల్లి,పోతనేనిపల్లి, గోపలాయిపల్లి, నైబాయి,దేవాలయాల అర్చకులు,ధూప దీప నైవేద్య అర్చక సంఘం నార్కట్పల్లి మండల కన్వీనర్ బ్రహ్మ శ్రీ గుండేపూడి జానకి రామశర్మ,సహాయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు తెలిపారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 28

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ విద్యార్థులు పాస్టర్ ప్రవీణ్ పగడాల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు క్రీస్తు సందేశకుడు,మానవతావాది,ఆదర్శ సేవకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల ఇక లేరని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యామని ఆయన అకాల మరణం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాన్ని,ఆందోళనను కలిగించిందని విద్యార్థులు పేర్కొన్నారు.పాస్టర్ ప్రవీణ్ సమాజానికి చేసిన సేవలను మరువలేమని, ఆయన ప్రేమ,సేవాభావం,విశ్వాసం అందరికీ మార్గదర్శకంగా నిలుస్తాయి,కానీ,రాజమండ్రి సమీపంలో ఆయన అనుమానాస్పదంగా మరణించడం అందరినీ తీవ్రంగా కలిచివేసిందని అన్నారు.ఈ ఘటనపై ప్రభుత్వ విచారణకు ఆదేశించిందని,పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ విద్యార్థులుగా,ఆయన కుటుంబానికి,శిష్యరికులకు అండగా ఉంటామని హామీ ఇస్తూ,పాస్టర్ ప్రవీణ్ మరణానికి న్యాయం జరగాలని,ఆయన మరణానికి గల నిజమైన కారణం వెలుగులోకి రావాలని,అతని మరణంపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలని కోరుకున్నారు.ఆయన మన మధ్య లేకపోయినా,ఆయన జీవితం మనకు మార్గదర్శకంగా నిలుస్తుందని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని,పాస్టర్ ప్రవీణ్ పగడాల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఆయన సేవలను గౌరవించాలని అన్నారు.




## నూతన కన్వీనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అర్చక సంఘం

నార్కట్ పల్లి మండలంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం నూతన కన్వీనరుగా బ్రహ్మ శ్రీ గుండేపూడి జానకి రామశర్మ గారు ఎన్నికైన్నారు.మండలంలోని 14 దేవాలయాలలో ఆధ్యాత్మిక సేవలు అందించడంతో పాటు ఎంతోమ ఒది అర్చకులకు శిక్షణను ఇస్తూ ప్రజల్లో అందరి ఆదరా బిమానాలను చూరగొంటున్న జానకిరామశర్మకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నార్కట్‌పల్లి అర్చక సంఘం మరియు నార్కట్‌పల్లి పట్టణ,వివిధ గ్రామాల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## ఎన్ఎస్ఎస్ క్యాంప్ ప్రారంభం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 28




వ ం ప ౕ శ తా ్మ గా ం దీ. యూనివర్సిటీలోని సైన్స్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ నాలుగవ యూనిట్ ఆధ్వం్యంలో అన్నెపర్తి గ్రామంలో వేసవి శిబిరాన్ని ప్రారంభించ ారు.వారం రోజుల శిబిరంలో గ్రామములో అనేక సేవ మరియు అవగాహన కార్యక్రమాలను ఎన్ఎ స్ఎస్ వాలంటీర్లు చేపట్టనున్నారు.మొదటి రోజున విద్యార్థులు ట్రాన్సాక్ట్ వాక్ ద్వారా గ్రామమును పరిశీలించి ప్రముఖులతో, యువకులతో పరిచయం అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి మాట్లాడుతూ గ్రామీణ శిబిరాల ద్వారా స్థానిక స్థితిగతులను అవగాహన చేసుకుని అభ్యాసనకు అన్వయించాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥కే.ప్రేమ్సాగర్,ప్రోగ్రాం అధికారి బి.వీరస్వామి వాలంటీర్లు పాల్గొన్నారు.

## వీధి కుక్కల స్వైర విహారం. అడుగడుగునా భయంతో ప్రయాణీకులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 28



రోడ్లపైన వీధి కుక్కల స్వైర విహారం కొనసాగుతూనే ఉంది.పగలు రాత్రి తేడా లేకుండా వీధిలో కుక్కలు ఒక్కసారిగా రోడు ్డపైకి వచ్చి ఎగబడడంతో వాహ నాలు ఢీకొని ప్రమాదాలు జరగడమే కాకుండా వాటినుండి తప్పించ ుకోబోయి రోడ్డ ప్రమాద ాలకు ప్రయాణీకులు గురవు తున్నారు.ఇటువంటి ఒక సం ఘటన గురువారం నా ర్కట్‌పలి ్ల పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి 7గంటల ప్రాంతంలో మండలంలోని తొండల్వాయ్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ చింత సుధాకర్ గ్రామాల్లో పనులు ముగించుకుని నల్గొండకు తిరుగు ప్రయాణంలో నార్కట్‌పల్లి నల్గొండ రోడ్డులోని మాజీ టీడీపీ లీడర్ కూరగాయల కృష్ణయ్య యాదవ్ ఇంటి వద్దకు రాగానే ఒక్క సారిగా సుమారు 10 నుంచి 15 కుక్కలు ఒక్క సారిగా రోడ్డుకు అడ్డంగా ఎదురుగా వచ్చి తాకటంతో ఒక్క సారిగా తన ద్విచక్రవాహనం నుండి క్రింద పడటంతో చేతులకు,కళ్ళకు బలమైన గాయాలు అయ్యాయి.స్థానిక ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం తరలించగా అక్కడ చికిత్స పొంది కొంత తేరుకున్నాక తన ఇంటికి తరలించారు.కొద్ది సేపట్లో ప్రాణహాని తప్పినట్టయ్యిందని వైద్యులు, స్థానికులు పేర్కొన్నారు.విధి కుక్కలు విచ్చల విడిగా వాటి సంతానాన్ని అధికంగా పెంపొందించుకోవటంతో ప్రతి బజారులో సుమారు 30 నుంచి 40 కుక్కలు తిరుగుతున్న సందర్భంలో ముఖ్యంగా చిన్న పిల్లలు,వృద్దులు రోడ్ల పై తిరుగాలంటేనే ప్రాణ బయంతో వణికి పోతున్నారని చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలు గ్రామపంచాయితీ అధికారులు ఏం చేస్తున్నట్లు..,అసలు ఉన్నారా..,ఉంటే ఈ కుక్కల బెడద నుంచి ప్రజలకు ఎలాంటి రక్షణ కల్పిస్తూ ముందుకు వెళ్తారు అనేది మనం ఒకటికి వంద సార్లు ఆలోచించాల్సిన విషయమేనని ప్రతి ఒక్కరూ రోడ్లపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని, పిల్లలను కాపాడుకోవాలని అన్నారు.

## ఎమ్మెల్యే బాలు నాయక్‌కు మంత్రి పదవి కేటాయించాలి-సర్దార్ నాయక్

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 28



దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా 30వేల భారీ మెజారిటీతో గెలిచిన నేనావత్ బాలునాయక్‌కు తెలంగాణ క్యాబినెట్‌లో మంత్రి పదవి ఇవ్వాలని మహాత్మగాంధీ యూని వర్సిటీ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ఆడవత్ సర్దార్ నాయక్ అన్నారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో గిరిజన లంబాడ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు రాజకీయంగా అంచలంచలుగా ఎదుగుతూ రెండుసార్లు జడ్పిటిసిగా,జిల్లా పరిషత్ చైర్మన్‌గా,రెండుసార్లు శాసనసభ్యులుగా,తన సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌కి గిరిజన కోటాలో క్యాబినెట్ హోదా కల్పించి మంత్రి పదవి కేటాయించి గిరిజన లంబాడ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని తెలిపారు.గతం నుండి ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వాలు మారిన కానీ దేవరకొండలో ఎమ్మెల్యేగా గెలిచిన వారికి ఎవరికీ కూడా ఇంతవరకు మంత్రి పదవి కేటాయించలేదని,ఈసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో బాలు నాయక్‌కు మంత్రి పదవి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.నల్గొండ జిల్లా దేవరకొండ నియోజక వర్గానికి అత్యధికంగా లంబాడ గిరిజన జనాభా ఎక్కువ కలిగి ఉన్నందున ఎన్నో ఏళ్లుగా దేవరకొండ ఎస్టి నియోజకవర్గంగా కొనసాగుతుంది.ఎస్టి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచిన బాలునాయక్‌కు మంత్రి పదవి ఇచ్చి న్యాయం చేయాలన్నారు.ఎమ్మెల్యే బాలునాయక్ కు మంత్రి పదవి వస్తే ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి అవ్వడంతో పాటు దేవరకొండ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మృతునికి నివాళులు అర్పించిన నాయకులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 28

నార్కెట్పల్లి పట్టణంలోని వైయస్సార్ కాలనీకి చెందిన బొలుగుల చెన్నయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందగా ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ పలువురు మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నివాళులు అర్పించిన వారిలో నార్కెట్పల్లి మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, లింగాల రమేష్,ఉండ్రాతి రాములు తదితరులు పాల్గొన్నారు.

# 30న జరిగే సిఎం సభ విజయవంతానికి కృషి చేయాలి

**- ఇది చారిత్రాత్మక సభ ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి**
**- పేదలందరికీ సన్నబియ్యం అందించే పథకం దేశానికే ఆదర్శం**
**- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 28 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంలో జరిగే సభకు తొలిసారిగా విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కార్య క్రమం విజయ ంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు స మిష్టిగా కృషి చేయాలని పౌరసరఫరాలు, భారీ నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో మోడల్ కాలనీ, సిఎం సభావేదిక ఏర్పాట్లను పరిశీలించి అనంతరం కోదాడ, హుజూర్‌నగర్ ముఖ్య నేతలతో సభా సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది ఉగాది రోజున రాష్ట్ర పేద ప్రజలందరికీ నిజమైన పండుగ జరుపుకునేలా దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని 84 శాతం మంది పేదలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందించేందుకు ఈ పథకం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా సన్నబియ్యం పథకం అన్ని సంక్షేమ





పథకాలలోకెల్లా గొప్పదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలువుతున్న ఈ పథకానికి రూ.11 నుంచి 12 వేల కోట్లు ఖర్చవుతున్నా పేదలకు ఆకలి తీర్చే గొప్ప పథకం కావడంతో అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి గొప్ప పథకం సొంత నియోజకవర్గం నుంచి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభించడానికి వస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి సభ విజయవంతం చేయడం కోసం ఉదయం ఇంట్లో ఉగాది పండుగ చేసుకొని మరొక పండుగలా సభను జయప్రదం చేయడానికి కుటుంబంతో కలిసి ప్రతి ఒక్కరు కదిలి రావాలని అన్నారు. దేశ చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచిపోయే విధంగానిర్వహిస్తున్న ఈ సభకు 50 వేల మంది హాజరయ్యే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సభకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా మజ్జిగ, మంచినీటి సౌకర్యంతోపాటు మహిళలకు భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభలో నల్లగొండ గద్దర్ వెంకటరెడ్డి ఆటా పాటా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిఎం ఫణిగిరి గట్టు వద్ద హెలికాప్టర్ ద్వారా వచ్చి మోడల్ కాలనీ సింగిల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించి తిరిగి హెలికాప్టర్ ద్వారా సభ స్థలికిచేరుకుంటారని సభకు వచ్చేవారు 5గం.లోపు సభావేదిక ముందు ఆసీనులై కార్య క్రమం ప్రశాంతంగా జరిగేలా సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మల్టీజోన్-2 ఐజి సత్యనారాయణ, ఎస్పీ నర్సింహ, ఆర్డీవో కె.శ్రీనివాసులు, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, సిఐ జి.చరమందరాజు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మంజునాయక్, అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, గెల్లి రవి, యరగాని నాగన్నగౌడ్ పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



*అనంతగిరి మార్చి 28 ప్రభాత వార్త:*

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో 5లక్షల వ్యయంతో ఈజీఎస్ నిధులతో మంజూరైన సిసి రోడ్డు పనులకు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి నాయకులతోపాటు హాజరై రోడ్ నిర్మాణ పనులకు పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర పుల్లారెడ్డి, కొండపల్లి వాసు, బాబు నాయక్, గుర్రం వెంకటరెడ్డి, డేగ కొండయ్య, ముత్తినేని కోటేశ్వరరావు, బోడిపూడి సత్యనారాయణ, సాధ కోటేశ్వరరావు, కృష్ణ, బత్తిని రాజయ్య, బోడపూడి లక్ష్మీనారాయణ, చిలకమూడి శ్రీనివాసరావు, నల్లమల హరీష్, మేకల శ్రీను, కీత లక్ష్మీనారాయణ, ముత్తనేని కోటేశ్వరరావు, మీసాల లక్ష్మీనారాయణ, చిత్తలూరు వీరబాబు, గోపతి నరసయ్య, వడ్డే రామయ్య, దొడ్డెల నరేష్ మీసాల రాజేష్, మేళ్లచెరువు, వెంకటేశ్వర్లు, కాసిం తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపురం సహకార సంఘం తనిఖీ

*అనంతగిరి మార్చి 28 ప్రభాత వార్త:*



మండల పరిధిలోని ఖానాపురం సహకార సంఘంను కోదాడ ఏడీ డి ఎల్లయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. సహకార సంఘం తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్, సొసైటీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. అక్కడే ఎరువులు కొనుగోలుకు వచ్చిన రైతులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏఈఓ వినోద్ తదితరులు ఉన్నారు.

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఇఓ

*మునగాల, మార్చ్ 28, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రజ్ఞ హై స్కూల్ నందు నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, అనంతరం స్థానిక తహసీల్దార్ ఆంజనేయులు ,ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ,ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు తో కలిసి వారు మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణ తీరును మరియు విద్యార్థులకు కనీస సౌకర్యాలైన వెలుతురు కోసం విద్యుత్తు లైట్లు, గాలి కోసం ఫ్యాన్లు, బాత్రూంలో నిర్వాహన, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు, సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలనిర్వాహణ పట్లఎక్కడ ఎలాంటి లోటుపాట్లు జరగకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేటట్లు ఏర్పాటు చేశామన్నారు, పరీక్షా



నిర్వహణ సమయంలో విద్యాశాఖ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తూ ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యాశాఖ అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక



*చిలుకూరు మార్చి 28 ప్రభాత వార్త*

ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి రామారావు బజ్జూరి రవీందర్ రెడ్డి అన్నారు పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు పాటించే ఉపవాస దీక్షలు సందర్భంగా శుక్రవారం బేతవోలు గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ముస్లిం లు సోదరా భావంతో మెలగాలన్నారు కులమతాలకు భేదం లేకుండా పండుగలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# తైక్వాండో విజేతలను అభినందించిన ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు

*నాంపల్లి,28మార్చి,ప్రభాతవార్త:*

ఆత్మరక్షణకు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి తైక్వాండో ఎంతగానో ఉపయోగపడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ నెల 23వ తేదీ ఆదివారం చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని మార్కెట్‌యార్డు నందు నిర్వహించిన యునైటెడ్ నల్లగొండ జిల్లా తైక్వాండో ఛాంపియన్‌షిప్ -2025పోటీలలో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలను సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థుల్లో సాత్విక, అకిరా నందన్, విఘ్నేష్, శ్రీమాన్, అభిలాష్, దేవ వర్షిని, సాయితేజ, చంద్ర దీపక్‌లు స్వర్ణ పతకాలు సాధించగా, సంతోష్, సాత్విక్, ఆంజనేయులు, రాజు, యాదగిరి, చంద్రేశ్వర్, ఆదిత్య ,ప్రణవ్, గణేష్, రిత్విక్‌రెడ్డి, వినయ్‌తేజ, వరుణ్‌తేజ్, మన్విత కాంస్య పతకాలను సాధించారు. వీరిని శుక్రవారం గాంధీజీ



విద్యాసంస్థలలో చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు మెడల్స్, సర్టిఫికెట్‌లను అందించి అభినందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయిపోటీల్లో పాల్గొని పుట్టిన ఊరుకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మరక్షణకు తైక్వాండో నేరుకోవాలన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాలలో పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి వివిద వేదికలపై జరిగే కార్యక్రమాలకు విద్యార్థులను పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి,,తైక్వాండో ట్రైనర్ నాగిళ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఇఫ్తార్ విందు



*మునగాల, మార్చి28, ప్రభాతవార్త:*

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కాలే సామెల్ అన్నారు, శుక్రవారం బరాకత్ గూడెం గ్రామంలో ముస్లిం సోదరులకు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల నాయకులు పాషా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు లో మాట్లాడుతూ, ముస్లిం సోదరులు నెల రోజులపాటు పవిత్ర రంజాన్ మాసంలో అత్యంత భక్తి భావంతో కటోరమైన ఉపవాస దీక్షల్ని నిర్వహిస్తుండగా వారికోసం ఇఫ్తార్ విందు ఏర్పాట్ల చేయడంతో ప్రేమ సేవా భావం వెలివేరుస్తుందని అన్నారు, రంజాన్ మాసంలో ఒక్క పొద్దు ఉంటున్న ముస్లిం సోదరుల ఆకలి తీర్చి వారితో తనకున్న అనుబంధాన్ని ఆత్మీయతను పంచుకునేందుకు ఇఫ్తార్ విందు ఒక ఆత్మీయ వేదిక అని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో రణబోతు వీరారెడ్డి, ఒరుగంటి రవి,

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

*మునుగోడు,28మార్చి,ప్రభాతవార్త:*

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కృష్ణాపురం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆరూరి శివ వృత్తి రీత్యా ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కాగా కొనుగోలు చేసిన ట్రాక్టర్‌కు ఇటీవల కట్టే వాయిదా విషయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయని, దీంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మనస్తాపంతో ఈ నెల 26వతేదీ బుధవారం వేప చెట్టుకు ఉరివేసుకుని చనిపోయినట్లు తెలిపారు..మృతుని తండ్రి సాయిలు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు.

## రాపోలు ప్రభాకర్‌కు ఘన సన్మానం

చండూరు,28మార్చి,ప్రభాతవార్త:



టియుడబ్ల్యూజె-ఐజెయు నియోజకవర్గ అధ్యక్షుడిగా రాపోలు ప్రభాకర్ నియామకమైన సందర్భంగా శుక్రవారంచండూరు మార్కండేయ యువజనసంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు గంజి గంగాధర్,గౌరవ సలహాదారులు గంజి భిక్షం,గంజి అశోక్‌కుమార్,చిలుకూరి మణికువ నార్,కిర ణ్‌కుమార్,చిరంజీవి, సూరపల్లి రాఘవేంద్ర రవి,భా స్కర్,ఎ ాయిరాం,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో బెల్టుషాపులు నిర్వహించరాదు

## .10లీటర్ల నాటుసారా పట్టివేత

చండూరు,28మార్చి,ప్రభాతవార్త:

చండూరు మండలం దోనిపాముల గ్రామశివారులో శుక్రవారం నాటుసారా రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు చండూరు ఎస్ఐ ఎన్.వెంకన్నగౌడ్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం చండూరు మండలం దోనిపాముల గ్రామశివారులో శుక్రరవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అదే సమయంలో లెంకలపల్లి నుండి దోనిపాములవైపు వస్తున్న స్కూటీ అనుమానాస్పదంగా కనిపించడంతో,ఆపి తనిఖీ చేయగా,స్కూటీని నడుపుతున్న రామావత్ సురేష్‌వద్ద ప్రభుత్వం నిషేధించిన 10లీటర్ల నాటు సారా లభించినట్లు తెలిపారు.నాటు సారాను అమ్మడానికి తీసుకెళుతున్నట్లు తెలిపాడని అన్నారు.మర్రిగూడ మండలం,దామెురభీమనపల్లి గ్రామం,బీమ్లాతండాకు చెందిన సదరు వ్యక్తి రమావత్ సురేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా నాటు సారాయి తయారు చేసినా, విక్రయించినా,బెల్టు షాప్‌లు నడిపినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ వెంకన్నగౌడ్ వాచ్చరించారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

మునుగోడు,28మార్చి,ప్రభాతవార్త:

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మునుగోడు మండలం కృష్ణాపురం గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మునుగోడు మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన ఆరూరి శివ వృత్తి రీత్యా ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు.కాగా కొనుగోలు చేసిన ట్రాక్టర్‌కు ఇటీవల కట్టే వాయిదా విషయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయని,దీంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మనస్తాపంతో ఈ నెల 26వతేదీ బుధవారంరోజున వేప చెట్టుకు ఉరివేసుకుని చనిపోయినట్లు తెలిపారు..మృతుని తండ్రి సాయిలు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు.

# చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి

మునుగోడు,28మార్చి,ప్రభాతవార్త:

తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడిన గీత కార్మికుడు చికిత్స పొందుతూ మృతి చెందారు.ఈ సంఘటన మునుగోడు మండలంలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మునుగోడు మండలం,గూడపూర్ గ్రామానికి చెందిన దేశిడి అంజయ్య వృత్తిరీత్యా కల్లుగీత కార్మికుడు.వృత్తిలో భాగంగా రోజుమాదిరిగానే గురువారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కుతుండగా,ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి జారిపడటంతో తీవ్ర గాయాలు అయ్యాయని,వెంటనే కుటుంబ సభ్యులు నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి మరణించినట్లు తెలిపారు.మృతుని అల్లుడు వీరమల్ల నర్సింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మునుగోడు ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు.

## ముగిసిన కూరగాయల సంతవేలం.

త్రిపురారం. ప్రభాతవార్త:



మండల కేంద్రమైన త్రిపురారం గ్రామపంచాయతీ ప్రతి సోమవారం నిర్వహించే కూరగాయల సంతవేలం కొనుగోలు రుసుము కొరకు శుక్రవారం నిర్వహించిన బహిరంగ వేలం ముగిసింది. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి నారా బత్తోజు సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేందర్ అధ్యక్షతన నిర్వహించిన సంత వేలం లో గ్రామానికి చెందిన 45 మంది గ్రామపంచాయతీ నిర్దేశించిన నిర్ణీత రుసుము చెల్లించి పాల్గొనగా అందులో కల్వకుంట్ల వెంకటేశ్వర్లు రూ 1,20,500/ లకు ఏడాది(2025 2026)కాలానికి తై బజారు పన్నుల వసూలు పాట దక్కించుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

త్రిపురారం.ప్రభాతవార్త:



ముస్లింల పవిత్ర పర్వ దినం రంజాన్ ను పురస్కరించుకొని టై పిస్ట్ ఆరిఫా బేగం దాతృత్వంతో తో ఫా( నిత్యవసరాల సరుకుల పంపిణీ ) కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ముస్లిం మత పెద్దల సమక్షంలోమండల పంచాయతీ అధికారి నారా బత్తోజు సుధీర్ కుమార్, కార్యాలయ పర్యవేక్షకులు అలుగుపల్లి దయాకర్ రెడ్డి లు వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ముస్లింల సహాయార్థం అందిస్తున్న తోఫాను సద్వినియోగం చేసుకొని ఈనెల 31న ముస్లిం సోదరులు జరుపుకునే పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలను సంప్రదాయ పద్ధతిలో ఆనందోత్స వాల మధ్య జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ అవి రెండ్లమట్టయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆలంపల్లి జానయ్య,అవిరెండ్ల వీరయ్య, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, స్థానిక పంచాయతీ కార్యదర్శి కోడిరె క్క రాజేందర్ తదితరులున్నారు.

## గ్రామాల అభివృద్ధికోసం ఎమ్మెల్యే కృషి

### అభినందనీయం

### కాంగ్రెస్ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి

మునుగోడు,28మార్చి,ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధికోసం స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపా ల్‌రెడ్డి చేస్తున్న కృషి అభినం దనీయమని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే సహకారంతో ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ నిధులకింద మంజూరు అయిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసా గుతుందన్నారు.ఇప్పటికే ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మునుగోడు మండలంపై ప్రత్యేక శ్రద్ధవహిస్తూ నీటి ఎద్దడి నివారణకు ప్రతి గ్రామంలో బోర్లు వేయిస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రం ఉగాది పండుగనుంచి తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ రేషన్ దుకాణాలద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నాగ సాధు,కొంక శంకర్,ఉప్పరబోయిన నరసింహ,బి.లాలు, బేతరాజు సత్త య్య,కె. చ ష్, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ, మార్చి 28 ప్రభాతవార్త

ఏప్రిల్ 5,11,14 తేదీల్లో మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రావ్, మహాత్మాజ్యోతిబాపూలే, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న,డాక్టర్ బి.అర్.అంబేద్కర్ జయంతి ఉత్స వాలను విజయవంతం చేయాలని దళిత సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది.స్థానిక జ్యోతిబాపూలేభవన్‌లో ఐక్యవేదిక నాయకులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. అనంతరం స్థానిక మున్సి పల్ కమిషనర్ యూసుఫ్‌కు వినతిపత్రానిన అందజేశారు. ఈ కార్యక్రమంలోతాళ్లపల్లి రవి, మచ్చ ఏడుకొండలు, తలకొప్పుల సైదులు, బొప్పని నగేష్, నాగభూషనం, దినేష్, అంజయ్య,మడుపు శ్రీనివాస్, నాగరాజు, అంజి, బెన్నీ, ఇమ్మానియేల్, మారం శ్రీనివాస్, సత్యనారాయణ, మహేష్‌గౌడ్,

## వంద మంది ముస్లీం కుటుంబాలకు రంజాన్ కిట్ల పంపిణీ

### -ఎంఏ అలీమ్ సేవలు స్ఫూర్తిదాయమకం

మిర్యాలగూడ, మార్చి 28 ప్రభాతవార్త

పవిత్ర పర్వదినం రంజాన్‌ను పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని 47వ వార్డు ఇస్లాపురంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి ఎంఏ అలీమ్ అద్వర్యంలో సుమారు 100మంది ముస్లీం కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. 47వ వార్డులో పేదలకు అలీమ్ చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని, సహృద్భావంతో సామాజిక సేవా కార్యక్రమాల్లోచురుకుగా పాల్గొంటూ సమాజంలో అదర్శంగా నిలుస్తున్నారన్నారు. అయన అంకితభావంతో పనిచేస్తూ సామాజిక సేవాకార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. వార్డుల్లో ఇప్పటికే 200మందికి పైగా నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అపదలో ఉన్న అభాగ్యులకు అపద్భాందవుడయ్యారని, సరస్వతీ పుత్రులకు తన వంతుగా అర్థిక సహకారం అందజేస్తూ విద్యా వ్యాప్తికి విశేష కృషి చేస్తున్నారన్నారు. అందరితో మమేకమవుతూ సేవా కార్యక్రమాల ద్వారా పలువురి మన్నలు పొందుతున్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

### -మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య

మిర్యాలగూడ, మార్చి 28 ప్రభాతవార్త



అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనేసమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్నట్లు పేర్కొన్నారు. తక్కెళ్లపాడ్ శివారులోని మూసీనది వద్దకు వెళ్లగా అక్కడ రెండుట్రాక్టర్లు ఇసుక నింపబడి ఉందన్నారు. పోలీసులను చూసి ఒక ట్రాక్టర్ యాజమాని ట్రాక్టర్ ఇంజెన్‌తో పాటు పారిపోగా మరొక వ్యక్తిట్రాక్టర్‌ను వదిలి పారిపోయినట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన చెరుకుపల్లి రాంబాబు, గుడుగుంట్ల నరేష్‌లపై కేసు నమోదు చేసివిచారణ చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

# 30న సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ ను విజయవంతం చేయండి

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 28, ప్రభాత వార్త :*

అభివృద్ధి ప్రదాత, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫ రాల శాఖా మాత్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ఆహ్వానం తో హుజూర్ నగర్ పర్యటనకు రా నున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ స భను విజయ వంతం చేయాలని మాజీ డిసిసి ఉపాధ్యక్షులు ఎస్.కె మన్సూర్ అలీ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ లో జరిగిన ముస్లిం మైనార్టీల సమా వేశంలో ఆయన మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి పేద కుటుంబానికి రేషన్ షాపుల ద్వా రా ఒక్కరికి 6 కేజీల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ



కార్యక్రమాన్ని ప్రారంభించడానికి మొదటిసారిగా హుజూర్ నగర్ నియోజకవర్గానికి మార్చి 30 ఆదివారం రోజున వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమంలో కు టుంబ సభ్యులతో ముస్లిం నా యకుల తో పాటు అన్ని వర్గాల నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు మద్దతు తెలపాలని పిలుపు నిచ్చారు. జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ డైరెక్టర్ షేక్ సైదా మాట్లాడుతూ అసంటిత కార్మికులు, శ్రామికులు అధిక సంఖ్య లో సీఎం బహిరంగ సభ కు తరలి రావాలని కోరారు. నియోజక వర్గ మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ కరీం మాట్లాడు తూ నియోజక వర్గంలోని అన్ని గ్రామాల నుంచి ముస్లిం మైనా ర్టీలు అధిక సంఖ్య లో సభకు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు ఉస్మానియా మస్జిద్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ బిక్కన్, షేక్ జాన్ సైదా, షేక్ జానీ పాషా షేక్ మజీద్, షేక్ రజా అలీ బా బా, షేక్ రసూల్, షేక్ ముస్తఫా, షేక్ మీరా, షేక్ మంజూర్ అహ్మ ద్, ఇతర ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.

## పేదవాడికి సన్న బియ్యం పంపిణీ తెలంగాణ ప్రభుత్వానిదే : పద్మావతి



*నేరేడుచర్ల మార్చి 28 ప్రభాతవార్త*

భారతదేశంలో ప్రతి పేదవాడికి పప్రధమంగా సన్నబియ్యం అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వాన్ని దేనిని శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు, శుక్రవారం నేరేడుచర్ల, గరిడేపల్లి ,పాలకీడు మండలాల ముస్లింలకు ఏర్పాటు చేసినఇఫ్తార్ విందు లో మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ హయాంలో ఈ నెల 30న హుజూర్ నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నాణ్యమైనసన్న బియ్యం పథకం ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు, గత పది సంవత్సరాల్లో బి ఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయలేదని విమర్శించారు, హుజూర్నగర్ నియోజకవర్గంలో సంవత్సరంలో ఇండ్లు లేని నిరుపేదలకు 3500 ఇండ్లు కేటాయించినట్లు పేర్కొన్నారు,, నేరేడుచర్లలో75 లక్షలతో నిర్మించనున్న షాదీఖానాకు సరైన స్థలం అధికారులు ఎంపిక చేయనున్నట్లు, ఇంకా ముస్లింలకు కావలసిన వసతులకు నిధుల మంజూరుకి కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు సురగి సైదులు, బండ కవిత, కమలాకర్, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, ట్రాన్స్ కో ఏఈ పందిరి శ్రీనివాస్, కొణతం చిన్న వెంకటరెడ్డి, నారపరాజు సుబ్బారావు, కట్ట రామారావు, నూకల సందీప్ రెడ్డి, సోమప్ప చిత్తనూరి సత్యనారాయణ, తాళ్ల సురేష్ రెడ్డి, బచ్చలకూరి ప్రకాష్, భూక్యగోపాల్, మాజీ కౌన్సిలర్లు షేక్ బాషా, రణపంగా నాగయ్య, బైరెడ్డి జితేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నక్క రమాదేవి, మాజీ సర్పంచ్ లు మాలోత్ మోతిలాల్ నాయక్, ఆకారపు వెంకటేశ్వర్లు, బెల్లంకొండ నరసింహారావు, చింతమల్ల సైదులు, పాల్వాయి కృష్ణమూర్తి, గంటసైదులు, రామకృష్ణ, కుంకు శ్రీనివాసరావు, యామిని వీరయ్య, శ్రీనివాస్ రెడ్డి, మచ్చ శ్రీను, రంగారెడ్డి, గోపగాని మారయ్య గౌడ్, కట్ట కృష్ణారావు, పారేపల్లి సత్యనారాయణ, రంగారెడ్డి, మోనిక, మత పెద్దలు షోయబ్ అలం, సదర్ ఇబ్రహీం, ఖాదర్ ఖాన్, ఖాదర్ బాషా, ఖలీం, ఖాజా, హఫిజ్, గౌస్, హనీఫ్, ఖాదర్, యాకూబ్, నజీర్, జానీ తదితరులు పాల్గొన్నారు

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

*చింతపల్లి,28మార్చి,ప్రభాతవార్త:*



మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని గడియగౌరారం మాజీ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్‌రావు అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం గడియగౌరారం గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాసదీక్ష విరమణ ప్రార్థనలో పాల్గొన్నారు. .సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సమానత్వంనింపే ఇఫ్తార్ విందును ప్రతి సంవత్సరం తాను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాగమళ్ల యాదగిరి, గుండెబోయిన సైదులు, గుండెబోయిన శ్రీశైలం, ఆదిరాల కృష్ణయ్య, జక్కుల శేఖర్, కంబాలపల్లి జంగయ్య, గుణమోని జంగయ్య, కంబాలపల్లి సైదులు, జానిమియా, తుళ్ల రమేష్‌జాన్, మస్తాన్, సుభాన్, రహీం, బాషుమియా, జానీ, సుభాని, అఖిల్, ఆరిఫ్, అజీమ్, మోబిన్, మున్నా, రహీం, పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు నల్ల బ్యాడ్జీలతో నిరసన



*నేరేడుచర్ల మార్చి 28 ప్రభాతవార్త*

పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు కు నిరసనగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు నేరేడుచర్ల లో జాన్ పహాడ్ రోడ్డులోని మసీదు వద్దముస్లీం సోదరులు శుక్రవారం నమాజ్ తర్వాత నల్ల బ్యాడ్జిలు ధరించి శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈకార్యక్రమం లో నేరేడుచెర్ల మసీద్ ముఫ్తీ షోయబ్ ఆలం, సదర్ ఇబ్రహీం ,ఖాదర్ ఖాన్, ఖాదర్ పాషా, ఖలిమ్ ,ఖాజా, హఫీజ్, గౌస్, హనీఫ్, ఖదీర్, యాకూబ్, నజీర్, ఇస్తియాక్, జాని పాల్గొన్నారు.

## ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సమావేశం



*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 28 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సమావేశం శు క్రవారం కార్యాలయంలో చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. చైర్మన్ నరేందర్ యాదవ్ మాట్లాడు తూ గత సంవత్సర కాలంగా సంఘం ఆదాయ వ్యయాలను సభ్యులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కంచర్ల మధుసూ దన్‌రెడ్డి, ఇందిరాల లక్ష్మి, దేవరం మల్లీశ్వరి, గోసుల శ్రీనివాస్, జక్కుల మల్లమ్మ, దుగ్గి బ్రహ్మం, మీసాల శ్యాంసుందర్, భూక్య లచ్చీరాంనాయక్, కార్యదర్శి పులిచింతల నరేందర్‌రెడ్డి, రైతులు, పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య

*చింతపల్లి,28మార్చి,ప్రభాతవార్త:*

మతిస్థిమితంలేని మహిళ తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడి ఘటన శుక్రవారం మండల పరిధిలోని కుర్మేడులో చోటుచేసుకుంది. ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు గ్రామానికి చెందిన అనంతుల వెంకటమ్మ(50) గత 23 సంవత్సరాలనుండి మతిస్థితిమితం బాగాలేకపోవడంతో ఇంటివద్ద ఉంటూ జీవనం సాగిస్తుంది. తరచూ గ్రామస్తులను దూషిస్తూ గ్రామంలో పిచ్చిదానిలా తిరుగుతూ ఉండేది. ఈ తరుణంలో గురువారం రాత్రి భర్త వెంకటయ్య, ఇద్దరు కుమారులు అనంతుల శ్రీను, శ్రీశైలం ఇంట్లో నిద్రించారు.. తెల్లవారుజామున నిద్రలేచి చూడగా, వెంకటమ్మ ఇంట్లోని ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు






## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



*హుజూర్ నగర్ టౌన్, మార్చి 28, ప్రభాత వార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని హ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శీను అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలో రోజువారీ కూలీలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి 15 నెలలు గడి చిన ఎన్నికల ముందు గ్రామపం చాయతీ మున్సిపాలిటీ కార్మికు లకు ఇచ్చిన హామీ మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని అలాగే వారి అకౌంట్లోకి నేరు గా డబ్బులు జమ చేస్తామని పేర్కొ నడం జరిగింది అన్నారు. నిరు పేద కార్మికులకు ఇండ్లు లేక ఎంతోమంది ఇంటి కిరాయిలు కట్టలేక అనేక ఇబ్బందులు పడు తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు లేని నిరుపేదల ను గుర్తిం చి ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఎంతో మంది పేదలు గత 10 సంవత్సరాల నుంచి కొత్తరేషన్ కార్డులు కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. మహిళల కి 2,500 రూపాయలు ఇస్తామని గ్యాస్ సబ్సిడీ, వివా హ సమయంలో ఆడ కూతుర్ల కు తులం బంగారం పథకం ఎటుపో యిందో చెప్పాలన్నారు. ఈ కార్య క్రమం లో చింతల. వెంకటమ్మ మోదా ల గోపమ్మ, చింతల మం గమ్మ, నాగవల్లి, మంగ, చంద్రక ళ. సైదమ్మ, భారతమ్మ, పార్వతి, రమణ, సైదమ్మ, పద్మ, శారద, నాగలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు

## నేరేడుచర్ల మార్కెట్ కమిటీ ఆదాయం 1.98 కోట్లు

*నేరేడుచర్ల మార్చి 28 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మార్కెట్ కమిటీకి 20242025 ఆర్థిక సంవత్సరానికి1.98 కోట్ల ఆదాయం సమకూరినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి టి. సన్నీ శుక్రవారంతెలిపారు, మార్కెట్ కమిటీకి నిర్దేశించిన లక్ష ్యం 177.60 లక్షల కాగా లక్ష్యాన్ని మించి 198.08 లక్షల ఆదాయం వచ్చినట్లు, పౌరసరఫరాల ద్వారా 48.09 లక్షలు, చిల్లపల్లి చెక్పోస్ట్ ద్వారా 58.64 లక్షలు, నరసయ్య గూడెం చెక్పోస్ట్ ద్వారా 3.85 లక్షలు, రైస్ మిల్లుల మార్కెట్ ఫీజు చెల్లింపు ద్వారా 87.50 లక్షల ఆదాయం వచ్చిందని తెలిపారు, గత సంవత్సరం నాగార్జునసాగర్ కాలువ నీరు విడుదల కాకపోవడంతో రెండో పంట సాగు చేయకపోయినా లక్ష్యాన్ని అధిగమించి ఆదాయం సాధించామన్నారు, గత ఆర్థిక సంవత్సరం 20232024 సంవత్సరానికి కూడా 1.50 కోట్ల రూపాయల లక్ష ్యం కాగా 1.62 కోట్ల ఆదాయం సమకూరిందని పేర్కొన్నారు,

## 30న పంచాంగ శ్రావణం

*నేరేడుచర్ల, మార్చి 28 :*

మున్సిపాలిటీలోని తాసీల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ కొందండ రామాలయంలో ఈనెల 30న ఆలయా ఆవరణంలో పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ శుక్రవారం తెలిపారు. విశ్వ వసునామ సంవత్సరం సందర్భంగా ఉద యం 11గంటలకు అబిజిత్ లగ్నమున శ్రీ మొలుగు శ్రీనివాసా చార్యులచే పంచాంగ శ్రవణం నిర్వహించనున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉగాది పచ్చడి, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## రెండవ విడత దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

*నేరేడుచర్ల, మార్చి 28 ప్రభాతవార్త*

రెండవ విడత దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలని బి ఆర్ఎస్ పార్టీ పట్టణమాజీ ప్రధాన కార్యదర్శి ఇంజమూరిరాజేష్ శుక్రవారం డిమాండ్ చేశారు, ఈనెల 30 హుజూర్ నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్నందున అదే రోజు రెండవ విడదత దళిత బంధు నిధులను కూడా విడుదల చేయాలని కోరారు. నియోజకవర్గానికి 1100 మంది చొప్పున పారదర్శకంగా అమలు చేశారని, నాడు అధికారులు ఎంపిక చేసిన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిపాటి మహేష్ నందిపాటి రఘు పాల్గొన్నారు




## పునర్నిర్మాణానికి సహకారం అందించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

జిల్లా చేనేత సహకార సంఘం శిథిలావస్థకు చేరుకుందని దీనిని పునాన్నిర్మాణానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని సూర్యాపేట చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కడారి బిక్షం కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని చేనేత సహకార సంఘం నందు సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత అభివృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత అభయాహస్తం ,పొదుపునిది, భద్రత భరోసా పథకాలు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ పథకాలు వర్తించాలంటే ప్రతి నేతన్నకు జియో టాకింగ్ వెంటనే అమలు చేసి ఈ పథకాలు వర్తించే విధంగా చూడాలని కోరారు. ఎప్పటిలాగే సమావేశం ఏర్పాటు చేసుకొని సభ్యుల సమక్షంలో లావాదేవీల గురించి చర్చించుకోవడం జరుగుతుందని వెల్లడించారు. నేతన్నల సమస్యలను తెలుసుకుని సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. సంఘ సభ్యులను అందర్నీ కలుపుకొని ముందుకు పోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే శిథిలావస్థలో ఉన్న సహకార సంఘం పునర్నిర్మాణం



చేసుకోవడం వల్ల మరమగ్గాలను ఏర్పాటు చేసుకోవడానికి వీలుగా ఉంటుందని వెల్లడించారు. ఇటీవల మాజీ మంత్రి, సూర్యాపేట ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డికి భవన పునర్నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ముశం వెంకట నారాయణ, గంజి సత్యవతి బాలేన మల్లయ్య, సిహెచ్. నరసింహారావు అప్పం శ్రీనివాస్ రావు ,రాపోలు గిరీష్ కుమార్ ,గండూరి రమేష్ ,నాగుల శ్రీనివాస్ , ముశం హరి, యలగందుల సాయి నేత ,మోత్కూరి మధు యలగందుల లక్ష్మయ్య ,ఆంజనేయులు, లక్షీ మ్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా పంజాబ్, హర్యానా రాష్ట్రంలో శిబిరాలు ఏర్పాటు చేసుకొని నిరసన కార్యక్రమాలు చేస్తున్న రైతాంగం పై పోలీసులు కర్కశంగా దాడి చేసి రైతుల శిబిరాలను కూల్చి అక్రమ కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కే యం ) జిల్లా కన్వీనర్ లు మందారి డేవిడ్ కుమార్, ములకలపల్లి రాములు, వరికుప్పల వెంకన్న, బూర వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పంజాబ్, హర్యానా రాష్ట్రంలో రైతుల శిబిరాలను తొలగించి అక్రమ కేసులు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్ కే యం దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఆమ్ ఆద్మీ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించడం తగదన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని దేశ రాజధాని ఢిల్లీలో ఏడాది పాటు ఆందోళన నిర్వహించడం మూలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెబుతూ 14 రాతపూర్వక హామీలు ఇచ్చిందన్నారు. హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇచ్చిన



హామీలను అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల మరిన్ని పోరాటాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే యం జిల్లా నాయకులు షేక్ నజీర్, గంట నాగయ్య, వేల్పుల వెంకన్న, కు నుకుంట్ల సైదులు, ధనియాకుల శ్రీకాంత్, దాసరి శ్రీనివాస్, దేసోజు మధు, వీరబోయిన లింగయ్య, బోల్క పవన్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## సుధా బ్యాంక్ శాఖ ప్రారంభం చేస్తున్న ఎమ్మెల్యే

*తిరుమలగిరి మార్చి 28 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల కేంద్రంలో సుధా బ్యాంక్ బ్రాంచ్ని ని ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేలు తిరుమలగిరి పట్టణంలో సుధా కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ తమ ఏడవ శాఖను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ప్రారంభించారు. బ్యాంకు ప్రారంభంలో పట్టణానికి చెందిన ప్రముఖులుపాల్గొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ , వ్యాపారవేత్త సుంకరి జనార్ధన్, పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ ఆడితీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సంకె పెల్లి నరసింహారెడ్డి .ప్రముఖ ట్రేడర్ సామ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. బ్యాంకు ప్రారంభ అనంతరం శాసనసభ్యులు సామేలు మాట్లాడుతూ తిరుమలగిరి పట్టణంలో సుధా బ్యాంక్ శాఖ ప్రారంభించడం ఎంతో సంతోషిదాయకంఅని చెప్పారు. బ్యాంకు పాలకవర్గం ప్రజలకు ఉత్తమ సేవలు అందించి అందరి మన్ననలు పొందాలని ఆశించారు. బ్యాంకు తగు



సెక్యూరిటీతో అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి రుణ వితరణ చేయాలని తద్వారా క్రమాభివృద్ధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో బ్యాంక్ చైర్మన్ మీలా మహాదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల, భోనగిరి భాస్కర్, అనంతుల ప్రభాకర్. ఎపూరు శ్రవణ్ కుమార్, కక్కినేని చంద్రశేఖర్, మీలా సందీప్ సుజాత, బోర్డ్ నిర్వహణ సభ్యులు చైర్మన్స్వామి వెంకటేశ్వర్లు, చెన్నకేశవరావువెంపటి రమణగాలి శ్రీనివాస్ పలువురు పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కొరకు ప్రతీ కార్యకర్త సైనికుడి లా పని చేయాలి

*మోతె..మార్చి 28 ప్రభాతవార్త .*

.పార్టీ బలోపేతం కొరకు ప్రతీ కార్యకర్త సైనికుడి లా పనిచేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు మండలం లోని గోల్ తండ గ్రామం లో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందీ. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలు అమలు చేయడం లో విఫలమైందన్నారు. గోల్ తండా గ్రామ శాఖ అధ్యక్షుడిగా గుగులోత్ ఘటోజి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. కమిటీ సభ్యులుగా శివాజీ రవీందర్, పీక మంగుళపతి మంగీలాల్ ,లక్ష్మణ్ . గ్రామ శాఖ యూత్ అధ్యక్షులుగా సందీప్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు ,మండల పార్టీ కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి , బానోత్ వెంకన్న ,మాజీ సర్పంచ్ గుగులోత్ శంకర్ నాయక్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆస్తిని కాజేసిన అనాధగా వదిలివేసిన మేన మామ

*నాగారం మార్చి 28 ప్రభాత వార్త*

తన కు వారసత్వంగా వచ్చిన ఆస్తిని కాజేసి తనను అనాధ ఆశ్రమంలో వదిలేసినారని జటంగి శిరీష విలేకరుల సమావేశంలో వాపోయారు. కంచె చేను మేసే అన్న చందంగా మేనకోడలు భూమిని మేనమామ కాజేసి అనాధగా వదిలి వేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం నాగారం మండల పరిధిలో ని ప్రస్తాల గ్రామానికి చెందిన నోముల పిచ్చయ్య తన కూతూరు శంకరమ్మని జాజిరెడ్డిగూడెం మండలం అడివేముల గ్రామానికి చెందిన జటంగి లింగస్వామి కి ఇచ్చి వివాహం చేశారు. కొన్ని సంవత్సరాలు గడిచాక శంకరయ్య మరణించగా తన సోదరి కి ఇచ్చిన వరకట్నాని తిరిగి ఇవ్వాలని నోముల లింగయ్య పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టగా లింగస్వామి అన్నదమ్ములు ఒక లక్ష 37వేల రూపాయలు వరకట్నం తిరిగి చెల్లించారు. జటంగి శంకరమ్మ కూతురు జటంగి శిరీష చిన్నపిల్ల కావడంతో సంరక్షణ బాధ్యతలు చూసుకుంటానని చెప్పి ఆ డబ్బులతో నాలుగో ఎకరాల భూమిని కొనుగోలు చేసినారు. అదేవిధంగా సూర్యాపేట చంద్రన్న కుంట నాగులమ్మ గుడి దగ్గర దాదాపు గుంట ఫ్లాట్ కొనుగోలు చేసినారు. 2010 సంవత్సరంలో నా తల్లి శంకరమ్మ మరణించగానే నన్ను అనాధ ఆశ్రమం లో చేర్పించినారు అని జటంగి శిరీష ఆవేదన వ్యక్తం చేశారు. నేను మేజర్ ని అయిన తర్వాత తిరిగి వచ్చి నా ఆస్తి నాకు ఇవ్వాలని తన ఇంటికి వెళ్లి అడగగా నీకు ఏమీ రాదు అని నాతో గొడవ పడి నన్ను ఇంటినుండి గెంటి వేశారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ స్పందించి నాకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష,

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఏడుగురిని అరెస్టు చేసి సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బి వెంకటరమణ ముందు శుక్రవారం హాజరు పరచగా అందులో ఒకరికి జైలు శిక్ష, మరో ఆరుగురికి 8000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ ఆర్.సాయిరాం తెలిపిన వివరాల ప్రకారం ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ సాయిరాం ఆధ్వర్యంలో మార్చి 27 సాయంత్రం సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతాలలో ట్రాఫిక్ సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా ఏడుగురు వ్యక్తులు పట్టుపడ్డారు. వారిని శుక్రవారం సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బి వెంకటరమణ న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. వీరిలో ఒకరికి రెండు రోజుల జైలు శిక్షతోపాటు మిగిలిన వారికి వెయ్యి రూపాయల చొప్పున జరిమాన విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సూర్యపేట ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ సాయిరాం మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.

## వ్యవసాయ యాంత్రిక పరికరాల సబ్సిడీని మహిళా రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*.నూతనకల్.. మార్చి 28 ప్రభాతవార్త.*

.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని మహిళా రైతులకు వ్యవసాయ శాఖ నుండి రాయితీపై ఇచ్చే వ్యవసాయ యాంత్రిక పరికరాలను మహిళ రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మురళి బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సబ్సిడీపై వ్యవసాయ యాంత్రిక



పరికరాలు, ట్రాక్టర్ పనిముట్లు,3 రోటరీవేటర్లు,1 విత్తన శుద్ధి పరికరం (ట్రాక్టర్ డ్రాన్),5 పవర్ ఆపరేటర్ స్ప్రేయర్స్,5 బ్యాటరీ ఆపరేటెడ్ మందు పిచికారి చేయు పంపులు మహిళా రైతులకు 50 శాతం రాయితీపై అందజేయడం జరుగుతుందని కావలసిన మహిళా రైతులు మండల వ్యవసాయాధికారి, వ్యవసాయ విస్తరణాధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## సొంత ఖర్చులతో పారిశుద్ధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ అందజేత

*నూతనకల్.. మార్చి 28 ప్రభాత వార్త.*



...మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య తన సొంత ఖర్చులతో శుక్రవారం ఇన్సూరెన్స్ పత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను పారిశుద్ధ్య కార్మిక కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 16 మంది కార్మికులకు మన గ్రోమోర్ ఐసిఐసిఐ ప్రమాద బీమా పథకంలో రెండు లక్షల ప్రమాద బీమా చెల్లించే విధంగా ప్రీమియం ఖర్చులను చెల్లించి వారికి సంవత్సరం వరకు రోడ్డు ప్రమాదం, పాముకాటు, విద్యుత్ షాకు, పిడుగుపాటు వంటి నాలుగు విధాల ప్రమాదాలు జరిగినట్లయితే మన గ్రోమోర్ సెంటర్ వారు స్వయంగా వారి కుటుంబ సభ్యులకు భీమా చెల్లించే విధంగా తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా

*చౌటుప్పల్, మార్చి 28 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని అర్హులైన ప్రతి పేదోడికి రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మున్సిపల్ కమిటీ ఆద్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సిపిఎం నాయకులు మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డులో పేరుకపోయిన ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. మున్సిపాలిటీలోని ఇండ్లకు విధిస్తున్న ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని, తంగడపల్లి రోడ్డులో గల అటవీ శాఖ స్థలంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వెంటనే పూర్తి చేసి చిరు వ్యాపారులకు అందించాలన్నారు. నాగులకుంటకు డ్రైనేజి వాటర్ రాకుండా పూర్తి స్థాయిలో అరికట్టి సుందరీకరణ చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇండోర్ స్టేడియంను పూర్తి చేయాలని, డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలన్నారు. లింగారెడ్డిగూడెం, లింగోజిగూడెం, లక్కారం, తంగడపల్లి, రాంనగర్, చౌటుప్పల్ పాత ఊరిలోని స్మశాన వాటికలను నిర్మించాలన్నారు. అంగడి స్థలాన్ని కాపాడాలని, గాంధీ పార్కును సుందకరీకరణ చేసి సులబ్ కాంప్లెక్స్‌ను నిర్మించాలన్నారు. వంద పడకల ఆస్పత్రిని త్వరగా పూర్తి చేయాలని, జాతీయ రహదారి విస్తరణలో సర్వీసు రోడ్డు నిర్మాణం త్వరిత



గతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, బూర్గు కృష్ణారెడ్డి, ఎండి.పాషా, గారీరు కిష్టయ్య, దండ అరుణ్‌కుమార్, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, బత్తుల దాసు, బాతరాజు దశరథ, ఆకుల ధర్మయ్య, అవ్వారి రామేశ్వరీ, జాని, పర్నె ధర్మారెడ్డి, ఉష్కాగుల శ్రీను, బొడ్డు అంజిరెడ్డి, చీకూరి ఈదయ్య, బావాండ్లపల్లి స్వామి, బుడ్డ రాజు, కందగట్ల ఆనంద్, అయిలయ్య, టి.మల్లేశం, కృష్ణ, జంగయ్య, అండాలు, బత్తుల రమేష్ తదితరులున్నారు.




## వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

*మేళ్లచెరువు మార్చి 28 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ కార్య క్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతిస్వామివారికి అర్చనలు, పుణ్యాహవచనం, రక్షాబంధనం, కంకణధారణ, శివపార్వతులకు వివిధ రకాల పూలమాలలతో పట్టు వ స్త్రములతో అలంకరణ, ఎదుర్కోళ్ల ఉత్స వములు, మాంగల్యధారణ, జిలకర బెల్లం, తలంబ్రాలు, మంగళహారతులు, అభిషేకములు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, అన్నప్రసాద వితరణ, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

*చౌటుప్పల్, మార్చి 28 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి ఆరోపించారు. బిజెపి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో లింగోజిగూడెంలో ఆరు సంక్షేమ పథకాల అర్హుల నుంచి శుక్రవారం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు మోసపూరితమైన హామీలు ఇచ్చి నేడు పేద, మధ్య తరగతి ప్రజలను గణచివేతకు గురి చేస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించి



పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దూడల భిక్షంగౌడ్, రామనగోని శంకర్, కె.అశోక్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, బత్తుల జంగయ్యగౌడ్, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, ఊడుగు యాదయ్యగౌడ్, కడారి ఐలయ్య యాదవ్, కట్ట కృష్ణ, బండారు మహేందర్‌రెడ్డి, ఊదరి రంగయ్య, బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్‌రెడ్డి, బాతరాజు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు సంక్షేమ పథకాలపై బిజెపి దరఖాస్తుల స్వీకరణ

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 28 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నా ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలుకు నోచుకోవడం లేదని ఆరోపిస్తూ బిజెపి గుజ్జ గ్రామశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం లబ్దిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ గత ఎన్నికల ముందు అభయ హస్తం పేరుతో ఇచ్చిన గ్యారంటీ పథకాలను విస్మరించందన్నారు. మహాలక్ష్మి పథకం కింద 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.2500ల ఆర్థిక సహాయం అందస్తామని చెప్పి నేడు మహిళలను మోసగించిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దూడల భిక్షంగౌడ్, కుకుడాల మహేందర్‌రెడ్డి, ఎలిజాల శ్రీను, భాస్కర నర్సింహా,



వంగరి రఘు, నందగిరి జగత్‌కుమార్, సంపతి సుదాకర్‌రెడ్డి, బూస శ్రీను, కట్కూరి వెంటకయ్య, ఆత్కూరి రాములు, గోదుమగడ్డ వెంకట్‌రెడ్డి, గూడూరు మంజునాథ్‌రెడ్డి, బద్దం యాదయ్య, కట్కూరి శ్రీకాంత్, ఓర్సు విజయ్, ఎర్ర వెంకటేశం, మల్లే నరేందర్‌రెడ్డి, చాడ రాములు, చాడ అంజయ్య, పడసనబోయిన యాదగిరి, బండారు నవీన్, చిలువేరు సతీష్, బొడ్డుల సాంబశివ, పోలోజు వెంకటేశం, చాడ శ్రీశైలం, శంకర్, వేణు, అంజయ్య తదితరులున్నారు.

## మేళ్లచెరువు సమభావన సంఘాలకు 40 బస్సుల ఏర్పాటు

*మేళ్లచెరువు మార్చి 28 ప్రభాతవార్త*

స్థానిక మహిళ సమాఖ్య కార్యాలయంలో శు క్రవారం జరిగిన సమభావన మహిళ సంఘాల సమావేశంలో ఏపిఎం రామిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివారం ఉగాది పండుగ రోజున హుజూర్‌నగర్‌లో ఉచిత సన్నబియ్యం ప్రారంభిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి కార్యక్రమాల సభలో పాల్గొనేందుకు మండలంలోని సమభావన మహి ళ సంఘాలకు 40 బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆదివారం పగలు 2 గం.లకు 40 బస్సుల ద్వారా 2 వేల మంది మహిళ సంఘాల సభ్యులు సన్న బియ్యం సభలో పాల్గొనాలని కోరారు. 2 వేల మంది మహిళలకు పగలు భోజనం ఏర్పాట్లు చేశామని, భోజనం చేసి వెంటనే బస్సులలో బయలుదేరాలని సిఎం సభ పూర్తి కాగానే బస్సులలో మహిళలందరినీ గ్రామాలకు చేరుస్తామని వివరించారు. ఉచిత సన్నబియ్యం ప్రారంభ సభలో మహిళలంతా శ్రద్ధగా పాల్గొనాలని వి జ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల మహిళ సంఘాల నాయకురాళ్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి ఆద్వర్యంలో ఉగాది వేడుకలు

*చౌటుప్పల్, మార్చి 28 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలోని గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన ఉగాడి సంబరాల కరపత్రాలను శుక్రవారం స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఆవిష్కరించారు. ఉగాది సందర్భంగా యక్షగాణ ప్రదర్శన, శ్రీ రేణుకా ఎల్లమ్మ చరిత్ర, భగవత ప్రదర్శన, కళాకారుల సన్మానాలు, సీనియర్ సిటిజనల్స్‌కు వవిధ రంగాల్లో నిష్ణాతులైన వారకి సన్మాన కార్యక్రమాలను నిర్వమించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గ్యార కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి బడుగు బాలరాజు, మాజీ అధ్యక్షులు పోలోజు శ్రీధర్‌బాబు, ఎరుకలి మల్లేశంగౌడ్, ముప్పిడి సైదులుగౌడ్, పాశం రామరాజు, చింతకింది అంజయ్యగౌడ్, దొడ్డి రాములు, బొడిగె ప్రభాకర్, సుర్కంటి వెంకట్‌రెడ్డి, యాట వెంకటేశం తదితరులున్నారు.



## గుర్తు తెలియని వాహనం ఢీకుని స్కూటరిస్టు మృతి

*చౌటుప్పల్, మార్చి 28 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం తూఫ్రాన్‌పేట గ్రామ పరిధిలోని మైలారం క్రాస్ రోడ్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్టు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పోచంపల్లి మండలం జలాల్‌పూర్‌కు చెందిన గుండ్ల యాదయ్య(70) అబ్దులాపూర్‌మెట్టు మండలం లోయపల్లిలో ఉన్న మృతుని పెద్ద కుమార్తె ఇంటికి వెళ్లి తిరిగి వస్తుంన్న సమయంలో హైద్రాబాద్-విజయవాడ ప్రధాన జాతీయ రహదారిపై వెళ్తున్న మృతుడి టివిఎస్ స్కూటీని హైద్రాబాద్ వైపు వెల్తున్న గుర్తు తెలియని వాహనం అతి వేగంగా వచ్చి ఢీ కొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన యాదయ్య అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించారు. మృతుని అల్లుడు మోర సత్యనారాణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు.

## అనుమతులు లేని పాఠశాలలను వెంటనే మూసివేయాలి

*చౌటుప్పల్, మార్చి 28 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఎలాంటి అనుమతులు లేని భవనాల్లో పాఠశాలలను పడుపుతున్న ఆంబిటస్ పాఠశాల ముందు శుక్రవారం బిజెపి యువమోర్చా ఆధ్వరయంలో ధర్నా నిర్వహించారు. విద్యా హక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలలో వచ్చే ఏడాదికి ముందస్తుగా అడ్మిషన్లు స్వీకరిస్తున్నారని, భవనానికి అనుమతులు లేకున్నా పాఠశాలను నడిపించడం సరికాదన్నారు. అనంతరం ఎంపిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బు వంశీ, మునగాల రాజశేఖర్‌రెడ్డి, చింతకింది కిషోర్, పందుల శరత్‌గౌడ్, పల్లె వెంకటేశం, శివమల్లారెడ్డి, వెల్మ వినయ్‌రెడ్డి, అల్మాసిపేట గౌతమ్, తోర్పునూరి సాయి, బాను ప్రసాద్, సాయి, మధు, సన్ని, సంతోష్, సాయి తదితరులున్నారు.



